


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 120 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 10-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## రాజధానిపై కుట్రలు చేసేవారిపై
# కఠిన చర్యలు తప్పవు

### జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారు

- మాకు సంబంధంలేదని ఆ చానెల్ తప్పించుకోలేదు
- ఖండించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం
- ఆ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర దాగి ఉందని ఆరోపణ
- మహిళలను, బౌద్ధ వారసత్వాన్ని అవమానించడం దారుణమన్న జనసేనాని



అమరావతి: రాజధాని అమరావతి మహిళలపై కృష్ణంరాజు వ్యాఖ్యలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఖండించారు. "అమరావతిపై వ్యాఖ్యలతో మహిళలను అవమానించారు. అమరావతిలో విలసిల్లిన బౌద్ధాన్ని అవహేళన చేశారు. ఆ ప్రాంత చారిత్రక, మిగతా 2లో

## తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి



- నిజమైన కులగణన అనుమానమే
- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.
- మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. మిగతా 2లో

## రాష్ట్రంలో మహిళలు,
# బాలికలకు భద్రత కరువు

### వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు

- శాంతిభద్రతల నిర్వహణలో సీఎం ఘోరంగా విఫలం
- రెడ్‌బుక్ రాజ్యాంగం, డైవర్షన్ పాలిటిక్స్‌పై మాత్రమే దృష్టి
- కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపు మీద బాధ్యతే లేదు
- తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా తన్మయిని కాపాడలేకపోయారు



అమరావతి: చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ అధ్యుక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే
# తెలంగాణకు ఈ దుస్థితి'




- కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే ఎత్తిపోశారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.
- కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారంపై స్పందించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే మిగతా 2లో

- కాళేశ్వరంపై వాస్తవాలు వివరించినా ఆయన అబద్ధాలు ఆపట్లేదని ఆగ్రహం
- కమీషన్ల కోసం కాంగ్రెస్ తొలుత టెయిల్ వర్క్స్ చేపట్టి హెడ్ వర్క్స్ వదిలేసిందని ధ్వజం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు.
- హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.
- దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని అన్నారు. అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించారు.
- మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
- ప్రజెంటేషన్‌లో అన్ని వాస్తవాలు చెప్పామని అన్నారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం మీ అలవాటు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలకు

## మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే
# అలవాటు మాకు లేదు

### తప్పుడు ప్రచారం మానుకోవాలి



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. దుష్ప్రచారాన్ని ఆధారాలతో మిగతా 2లో

## మాగంటిని చూసి..
# కన్నీరు పెట్టిన కేసీఆర్



- జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యం కారణంగా కన్నుమూశారు.
- ఈ నేపథ్యంలో మాగంటి మృతదేహానికి నివాళి అర్పించేందుకు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. మిగతా 2లో

## ట్రంప్ గద్దె దిగడమా, నాన్సెన్స్!

- మస్క్ జోస్యాన్ని ఖండించిన వాన్స్
- డెమొక్రాట్లకు మద్దతిస్తే ఖబడ్దార్: ట్రంప్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వివాదంపై మిగతా 2లో

## అధ్యక్ష అభ్యర్థిపై కాల్పులు.. కొలంబయాలో ఉద్రిక్తత

అమెరికాలోని కొలంబియాలో దారుణం చోటుచేసుకుంది. కొలంబియన్ మితవాద ప్రతిపక్ష సెనేటర్, వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగిన అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే(39)పై కాల్పులు జరిగాయి.



బొగోటా: అమెరికాలోని కొలంబియాలో దారుణం చోటుచేసుకుంది. మిగతా 2లో

## 'ఆ పిచ్చోడితో నేను మాట్లాడను'

డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ ఒకరు రాజకీయ వేత్త. మరొకరు వ్యాపార వేత్త. నిన్నమొన్నటి వరకు వాళ్లిద్దరూ ఆప్తమిత్రులు.



వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ ఒకరు రాజకీయ వేత్త. మరొకరు వ్యాపార వేత్త. నిన్నమొన్నటి వరకు వాళ్లిద్దరూ మిగతా 2లో

## మా ఓటమికి
## అమరావతి కూడా ఒక కారణమే



- రాజధాని అంశంపై తమ పార్టీ అధినేత జగన్‌తో చర్చిస్తామన్న మాజీ మంత్రి జోగి రమేశ్
- జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అమరావతి అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందన్న జోగి రమేశ్
- రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్

వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి అమరావతి కూడా మిగతా 2లో

- రాజధాని మహిళలపై సాక్షి టీవీలో జర్నలిస్ట్ కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు
- జర్నలిస్ట్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, ఖండన
- స్త్రీ జాతిని అవమానిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన సీఎం
- మాజీ సీఎం జగన్ తీరుపై చంద్రబాబు అసంతృప్తి, విచారం
- మహిళల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు క్షమించరాని నేరం
- మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని నీచంగా మాట్లాడారు
- రాజధానిపై విషం చిమ్మడంలో గట్టు దాటారు: చంద్రబాబు

## "వేశ్యలు" అంటూ చేసిన ఈ వ్యాఖ్యలను
# ఉపేక్షించే పరిస్థితే లేదు

### విషం చిమ్మడంలో గట్టు దాటారు
### నీచ సంస్కృతికి చెక్ పెడతాం
### నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది'

రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ ఛానల్ లో కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజధాని గురించి, అక్కడి మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మిగతా 2లో



## రహదారుల అభివృద్ధికి
## ప్రభుత్వం ప్రత్యేక చర్యలు'



- రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
- ఈ రాయచోటి-వేంపల్లి రోడ్డు(ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు(ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింక్ రోడ్డు అభివృద్ధి చేయుటకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.
- ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రాయచోటి-వేంపల్లి రోడ్డు(ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు మిగతా 2లో

## ట్రంప్ గద్దె దిగడమా, నాన్సెన్స్!

ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పందించారు. అధ్యక్షునితో తలపడటం ద్వారా ఆయన పెద్ద తప్పిదం చేస్తున్నారన్నారు. ఎప్‌స్టీన్ లైంగిక కుంభకోణంతో ట్రంప్‌కు సంబంధముందని, ఆయన గద్దె దిగి వాన్స్ అధ్యక్షుడు కావడం ఖాయమని మస్క్ పేర్కొనడం తెలిసిందే. ఆ వ్యాఖ్యలను 'నాన్సెన్స్'అంటూ వాన్స్ శుక్రవారం కొట్టిపారేశారు. అధ్యక్షునిగా ట్రంప్ అద్భుతంగా పని చేస్తున్నారన్నారు. ఆయనపై మస్క్ ఆరోపణలను ఖండించారు. "ఇలాంటి గొడవలు అందరి విషయంలోనూ జరుగుతుంటాయి. అందులోనూ మస్క్ చాలా ఎమోషనల్. కాస్త నెమ్మదించారంటే అంతా సర్దుకుంటుంది. కొంతకాలానికి ఆయనే మా వద్దకు తిరిగొస్తారు"అని అభిప్రాయపడ్డారు.

## అధ్యక్ష అభ్యర్థిపై కాల్పులు.. కొలంబయాలో ఉద్రిక్తత

కొలంబియన్ మితవాద ప్రతిపక్ష సెనేటర్, వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగిన అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే(39)పై కాల్పులు జరిగాయి. బొగోటాలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రస్తుతం ఆయన ఇంటెన్సివ్ కేర్‌లో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మిగ్యుల్ ఉరిబ్ టర్బే జనం మధ్య ప్రసంగిస్తుండగా, ఆయనపై కాల్పులు జరిగినట్లు వీడియోలో కనిపిస్తోంది. కొంతమంది అతనిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలు కూడా ఈ వీడియోలో ఉన్నాయి. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అటార్నీ జనరల్ లూజ్ అడ్రియానా కామార్గో కారకోల్ మీడియాతో మాట్లాడుతూ మిగ్యుల్ ఉరిబ్ టర్బే ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్‌లో ఉన్నారని తెలిపారు.

## 'ఆ పిచ్చోడితో నేను మాట్లాడను'

ఆప్తమిత్రులు. కానీ ఇప్పుడు బద్ధ శత్రువులు. ట్రంప్ ఏ ముహూర్తాన బిగ్ బ్యూటిఫుల్ బిల్ తెచ్చారో నాటి నుంచి వాళ్లిద్దరి మధ్య సఖ్యత దెబ్బ తింది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఆ పిచ్చోడితో నేను మాట్లాడేంది అని ట్రంప్ అంటుంటే.. జెఫ్రీ ఎప్సిటీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు కూడా ఉందంటూ మస్క్ బాంబు పేల్చారు. సంబంధిత ఆధారాల్ని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కొద్ది సేపటికే ఆ ట్వీట్‌ను డిలీట్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్‌తో మస్క్ రాజీకి సిద్ధమయ్యారనే ప్రచారం జోరందుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఢీ అంటే ఢీ అంటున్న టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ వెనక్కి తగ్గారా? ట్రంప్‌తో రాజీకి రెడీ అయ్యారా?. అంటే అవుననే అనిపిస్తున్నాయి మస్క్ చర్యలు.జెఫ్రీ ఎప్సిటీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేసిన ఫైల్స్‌ను మస్క్ డిలీట్ చేశారు.

## మా ఓటమికి అమరావతి కూడా ఒక కారణమే

ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణాలను విశ్లేషించారు. ఈ క్రమంలో జోగి రమేశ్ రాజధాని విషయంలో తమ పార్టీ స్టాండ్‌కు భిన్నంగా వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో జోగి రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ప్రజాభిప్రాయానికి అనుగుణంగా రాజధాని విషయంలో తమ పార్టీ పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడిన జోగి రమేశ్.. ఈ విషయంపై తమ పార్టీ అధినేతతోనూ చర్చిస్తామని అన్నారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే మూడు రాజధానులను తీసుకువచ్చారని చెప్పారు. కానీ అది రాష్ట్ర ప్రజలకు నచ్చలేదని అన్నారు. తమ పార్టీ ఓటమికి అమరావతి అంశం కూడా ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు.తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతిని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని జోగి రమేశ్ చెప్పుకొచ్చారు. తమ పార్టీ నాయకుడు జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. తాము చెప్పినట్లుగా చంద్రబాబు కూడా విశాఖ ఆర్థిక రాజధాని అంటున్నారని గుర్తు చేశారు. తాము ఆశించినట్లే ఇప్పుడు విశాఖను ఒక రాజధానిగా కూటమి ప్రభుత్వం చేసిందన్నారు.అక్కడ కూడా పెట్టుబడులు వచ్చి అభివృద్ధి చేయాలన్నదే తమ పార్టీ ఉద్దేశంగా పేర్కొన్నారు. ఇదే విషయాన్ని జగన్ చాలా సార్లు చెప్పారన్నారు. అభివృద్ధి అనేది ఒకే చోట కేంద్రీకృతం కావొద్దనేదే జగన్ ఉద్దేశమని, అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలని జగన్ చూశారని జోగి రమేశ్ అన్నారు. ప్రస్తుతం జోగి రమేశ్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు'

(ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింక్ రోడ్డు అభివృద్ధి చేయుటకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.ఇందులో భాగంగా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రాయచోటి-వేంపల్లి రోడ్డు (ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు (ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింకు రోడ్డను రూ.11.07 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కృషితో రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని రోడ్లన్నీ మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. వేంపల్లి రాయచోటి మధ్య ఆగిపోయిన రోడ్డు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.గత ఏప్రిల్, మే నెలలో అధికంగా ఉన్న నీటి సమస్యలు పరిష్కరించేందుకు రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నూతన బోర్లు వేసి తాగు నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రాధాన్యత క్రమంలో పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత నితిన్ గట్కరి గారి నేతృత్వంలోన నేషనల్ హైవే రోడ్లకు ఒక మహర్దశ వచ్చిందన్నారు. గువ్వల చెరువు ఘాట్ నందు టన్నెల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించి గువ్వల చెరువు ఘాట్ రోడ్డు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి

ఈసీ అధికారుల మనో ధైరాన్ని దెబ్బతీసే రీతిలో రాహుల్ మాట్లాడారని.. ఇది సరైన పద్ధతి కాదని ఈసీ వివరణ ఇచ్చింది. మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి అన్ని వివరాలు ఈసీ వెబ్‌సైట్‌లో ఉన్నట్టు వెల్లడించింది.ఆరోపణలపై ఇప్పటికే క్లారిటీ ఇచ్చినప్పటికి మళ్లీ అవే ఆరోపణలు చేయడం తగదని ఈసీ వ్యాఖ్యానించింది. తాజాగా ఈసీ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఎన్నికల కమిషన్ ఒక రాజ్యాంగ సంస్థ.లేఖలను బహిర్గతం చేయడం సరైంది కాదు. తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. మహారాష్ట్రతో సహా అన్ని రాష్ట్రాలకు చెందిన ఓటరు జాబితాలను ప్రచురించాలి. మహారాష్ట్ర పోలింగ్ బూత్‌ల సీసీఫుటేజ్ విడుదల చేయాలి. నిజం చెబితే ఈసీపై విశ్వసనీయత పెరుగుతుంది అని రాహుల్ ఎక్స్‌లో పేర్కొన్నారు.కేంద్రం చేపట్టే కులగణన సర్వేపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అనుమానం వ్యక్తం చేశారు.

## మాగంటిని చూసి.. కన్నీరు పెట్టిన కేసీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యం కారణంగా కన్నుమూశారు. ఈ నేపథ్యంలో మాగంటి మృతదేహానికి నివాళి అర్పించేందుకు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. కాసేపటి క్రితమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. మాగంటి గోపీనాథ్ ఇంటికి చేరుకున్నారు. అనంతరం, మాగంటి భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ క్రమంలో కేసీఆర్ భావోద్వేగానికి గురైన పెద్దాయన కన్నీరు పెట్టుకున్నారు. మాగంటి మృతదేహాన్ని చూసి ఆవేదన చెందారు. అనంతరం, మాగంటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాగంటి కుమారుడిని అప్యాయంగా దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ సీనియర్ నేత , జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల.. ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ.. సంతాపం ప్రకటించారు. మాగంటి మరణం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయనేతగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని కేసీఆర్.. మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

## మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే తెలంగాణకు ఈ దుస్థితి'

ఎత్తిపోశారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారంపై స్పందించారు. 2019లో బ్యారేజీ నిర్మాణం పూర్తయిందని.. 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82 టీఎంసీలు, 2021-22లో 33 టీఎంసీలు, 2022-23లో 25.97 టీఎంసీలు, 2023-24లో 8.93 టీఎంసీల నీరు కలిపి 162 టీఎంసీలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని ఉత్తమ్ తెలిపారు. ఇందులో మళ్లీ వరదలు రాగానే సముద్రంలోకి వదిలిన నీరు 63 టీఎంసీలని, ఐదేళ్లలో 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. 2022 జూలైలో వరదలకు సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగిందని, అదే సంవత్సరం కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలిందని, పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆ సంవత్సరం 25 టీఎంసీలే ఎత్తిపోశారని, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, కమీషన్ల కక్కుర్తితో తెలంగాణకు శాశ్వత ఆర్థిక నష్టం జరిగిందని, రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రతిపాదించింది బీఆర్ఎస్ హయాంలోనే అని, నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, మేడిగడ్డ కుంగింది కూడా బీఆర్ఎస్ హయాంలోనే అని తెలిపారు. ఫరక్కా బ్యారేజీని నీటి మళ్లింపు కోసం కడితే.. కాళేశ్వరం బ్యారేజీలు నిధుల మళ్లింపు కోసం నిర్మించారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ అవినీతికి కాళేశ్వరం బ్యారేజీలే ప్రత్యక్ష సాక్ష్యమని తెలిపారు. కాళేశ్వరం బ్యారేజీ వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీశ్‌రావులే అని తెలిపారు.తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి దాకా నీటిని గ్రావిటీతో తరలించడానికి 100 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మాణం జరిగిందని, తుమ్మిడిహెట్టి బ్యారేజీ కడితే 100 కిలోమీటర్ల దాకా గ్రావిటీతో నీళ్లు వచ్చేవి

## "వేశ్యలు" అంటూ చేసిన ఈ వ్యాఖ్యలను ఉపేక్షించే పరిస్థితే లేదు

'వేశ్యలు' అంటూ చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ, మీడియా ముసుగులో సాగుతున్న ఇలాంటి వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు."తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది. ఇది మన సంప్రదాయం. మన భారతీయ జీవన విధానం. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తాం. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం.రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. గత విధ్వంస ప్రభుత్వం పై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించడం. మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.మీడియా విశ్లేషణల పేరుతో రాజధాని అమరావతి మహిళలపై దారుణ వ్యాఖ్యలు చేయడాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టుదాటి ప్రవర్తించారని, మన తల్లులు, చెల్లెళ్లపై ఇలాంటి దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. 'ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. రాజధాని ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఇటువంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నా. తన సొంత మీడియా ద్వారా జరిగిన ఈ దారుణాన్ని మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టుదాటి మహిళల మనోభావాలను గాయపరచినవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళలను గౌరవించి, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది' అని చంద్రబాబు ట్వీట్ చేశారు.ఒక స్ఫూర్తిగా పనిచేసిందని కొనియాడారు. గౌలిగూడ గల్లీ నుంచి హర్యాణ గవర్నర్‌గా దత్తాత్రేయ ఎదిగారని అన్నారు. తన సుదీర్ఘ ప్రయాణంలో దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులు చూశారని తెలిపారు. ఏ రోజూ దత్తాత్రేయ ప్రజలతో సంబంధాలు కోల్పోలేదన్నారు. దత్తాత్రేయ, కిషన్ రెడ్డితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. అలయ్ బలయ్‌తో రాజకీయలకు అతీతంగా కార్యక్రమం నిర్వహించే వారని తెలిపారు.పుస్తకావిష్కరణకు అన్ని పార్టీల నేతలు వచ్చారని, దత్తాత్రేయ బీజేపీ నేత అని.. పార్టీ కార్యక్రమం అనే భావన ఎవరికీ లేదని, ఒక మర్యాద కలిగిన రాజకీయ నాయకుడిగా చూస్తారని హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా రాజకీయాల్లోకి వచ్చే వారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకం చదవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆయనను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. జాతీయ స్థాయిలో వాజ్‌పేయికి ఉన్న గౌరవం.. రాష్ట్ర స్థాయిలో బండారు దత్తాత్రేయకు ఉందన్నారు. హైదరాబాద్‌లో నేతలు పీజేఆర్, బండారు దత్తాత్రేయ పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఎవరికీ ఏ కష్టమొచ్చినా.. ఏదైనా అవసరం ఉన్నా.. జంటనగరాల్లో పేదలకు కష్టం వచ్చినపుడు గుర్తొచ్చేది వీరు ఇద్దరే అని కొనియాడారు. తాము తీసుకునే నిర్ణయాల్లో పీజేఆర్, దత్తాత్రేయ స్ఫూర్తి ఖచ్చితంగా ఉంటుందని అన్నారు. ఇటీవల ప్రధాని మోడీతో నీతి ఆయోగ్ కార్యక్రమంలో పాల్గొన్న విషయాన్ని గుర్తుకు చేశారు. మధ్యాహ్నం తినే సమయంలో ప్రధానితో ఈ విషయం మాట్లాడినట్లు చెప్పుకొచ్చారు. స్కూల్ మోడీ దగ్గర, కాలేజ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర చదువుకున్నా.. ఇప్పుడు ఉద్యోగం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దగ్గర చేస్తున్నానంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లోని శిల్పకలావేదికలో బండారు దత్తాత్రేయ జీవిత చరిత్ర ఆధారంగా రాసిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రజల కథే నా ఆత్మకత పుస్తకావిష్కరణ జరిగింది. అనంతరం పుస్తక ప్రతులను అతిథులకు అందజేశారు.విద్యాసాగర్ రావు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఇవాళ హైదరాబాదులో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది.

## మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదు

సహా నిరూపించామని అన్నారు. అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించారు. మీలా ప్రిపేర్ కాకుండా వచ్చే అలవాటు మాకు లేదని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రజెంటేషన్‌లో అన్ని వాస్తవాలు చెప్పామని అన్నారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం మీ అలవాటు. ఐదేళ్లలో మేడిగడ్డలో 162 ఎవీజ లే ఎత్తిపోశామంటున్నారు. కాళేశ్వరం పంప్‌హౌస్‌ల నుంచి ఎత్తిపోసిన నీటి గురించి కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఇరిగేషన్ మంత్రి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికైనా అబద్ధాల ప్రచారం మానుకోవాలని హరీష్ రావు హితవు పలికారు.అంతకుముందు మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే ఎత్తిపోశారని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. 2019లో బ్యారేజీ నిర్మాణం పూర్తయిందని.. 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82 టీఎంసీలు, 2021-22లో 33 టీఎంసీలు, 2022-23లో 25.97 టీఎంసీలు, 2023-24లో 8.93 టీఎంసీల నీరు కలిపి 162 టీఎంసీలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని ఉత్తమ్ తెలిపారు. ఇందులో మళ్లీ వరదలు రాగానే సముద్రంలోకి వదిలిన నీరు 63 టీఎంసీలని, ఐదేళ్లలో 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. 2022 జూలైలో వరదలకు సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగిందని, అదే సంవత్సరం కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలిందని, పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆ సంవత్సరం 25 టీఎంసీలే ఎత్తిపోశారని, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని పేర్కొన్నారు.కాళేశ్వరంపై వాస్తవాలు వివరించినా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అబద్ధాల ప్రవాహాన్ని ఆపడం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై స్పందిస్తూ మంత్రి ఉత్తమ్ చేసిన విమర్శలను హరీశ్‌రావు ఖండించారు. 'ఐదేళ్లలో మేడిగడ్డలో ఎత్తిపోసిన నీళ్లు 162 టీఎంసీలు మాత్రమేనని చెబుతున్న ఉత్తమ్.. కాళేశ్వరంలో భాగమైన ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు లిఫ్ట్ చేసిన నీటి వివరాలు చెప్పడం లేదని ఆక్షేపించారు. లక్ష్మీ, సరస్వతి, పార్వతి, నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల నుంచి ఎత్తిపోసిన నీళ్ల వివరాలు దాచిపెడుతున్నారని విమర్శించారు.కాళేశ్వరం కట్టిన మూడేళ్లలోనే మేడిగడ్డ నుంచి 162.41 టీఎంసీలు, అన్నారం నుంచి 172.86 టీఎంసీలు, సుందిళ్ల నుంచి 172.12 టీఎంసీలు, నంది మేడారం పంప్‌హౌస్ నుంచి 181.70 టీఎంసీలు, గాయత్రి పంప్‌హౌస్ నుంచి 179.41 టీఎంసీల గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టులోకి ఎత్తిపోశామన్నారు. మంత్రికి తెలియకుంటే ఇంజనీర్లను అడిగి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఏ ప్రాజెక్టు నిర్మించినా తొలి దశలోనే పూర్తి ఆయకట్టుకు నీరు అందించడం సాధ్యపడదనే విషయంతోపాటు కాల్వలు తవ్వుతున్నకొద్దీ నీరు అందే ఆయకట్టు పెరుగుతుందనే విషయాన్ని మంత్రి తెలుసుకోవాలన్నారు.ఎస్సారెస్పీ, నాగార్జున సాగర్, కల్వకుర్తి దేవాదుల సహా ఏ ప్రాజెక్టులో అయినా మొదట హెడ్ వర్క్స్ పూర్తి చేసి టెయిల్ వర్క్స్ తర్వాత పూర్తి చేస్తుంటారని.. కానీ కాంగ్రెస్ మాత్రం కమీషన్ల కోసం తోక పనులు ముందు మొదలుపెట్టి, హెడ్ వర్క్స్ వదిలి పెట్టిందని హరీశ్‌రావు విమర్శించారు. తలాతోక లేని మాటలు మానుకొని అబద్ధాల ప్రచారం మానాలని హితవు పలికారు.లంగాణ కల్పతరువు కాళేశ్వరం ప్రాజెక్టుపై కొంత కాలంగా కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీఆర్ఎస్ తిప్పికొట్టింది. అబద్ధాలే ప్రాతిపదికగా కాంగ్రెస్ నేతలు పనిగట్టుకొని వ్యాప్తి చేస్తున్న అసత్యాలను, వేస్తున్న నిందలను బద్దలుకొట్టింది. తెలంగాణ జీవధార కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను, కుతంత్రాలను సాగునీటిశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు తుత్తునియలు చేశారు. శనివారం తెలంగాణభవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీ సీనియర్ నేతలందరి ముందు హరీశ్‌రావు కాళేశ్వరంపై గంటన్నరపాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇచ్చారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ఎందుకు కట్టారో, ఎందుకు రీడిజైన్ చేయాల్సివచ్చిందో గణాంకాలు, లేఖలు, జీవోలు సాక్ష్యంగా ఆయన సోదాహరణంగా వివరించారు. కాళేశ్వరం కూలిందని, అదిక పనికిరాదని, అవినీతి జరిగిందని అధికార పార్టీ నాయకులు చేస్తున్న విషప్రచారాన్ని ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, వాస్తవాలను తెలంగాణ ప్రజానీకం ముందుంచారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ స్వయంగా మేడిగడ్డను ఎంపిక చేసిన విషయాన్ని ఆధారాలతో సహా వివరించారు.మహారాష్ట్ర అంగీకరించకపోవడం, నీటి లభ్యతలేదని సీడబ్ల్యూసీ తేల్చిచెప్పడం, వన్యప్రాణి సంరక్షణ సమస్యలు తలెత్తడం, రిజర్వాయర్ల సామర్థ్యం సరిపోదని తేలడం కారణాల దృష్ట్యా తుమ్మిడిహెట్టి నుంచి ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాల్సివచ్చిందని హరీశ్ అరటిపండు ఒలిచినట్టు చెప్పిన విషయం యావత్ తెలంగాణ ప్రజానీకానికి అర్థమైంది. ఒక్క సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్‌కు తప్ప! 'రామాయణం అంతా విని రాముడికి సీత ఏమైతది' అన్నట్టు కాళేశ్వరం కథంతా విని కూడా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తుమ్మిడిహెట్టి నుంచి ప్రాజెక్టు స్థలాన్ని ఎందుకు మార్చారంటూ పాతపాటే పాడటం విడ్డూరం!కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల జీవధార అని, రైతుల కల్పతరువు అని మాజీ మంత్రి హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. మేడిగడ్డ బరాజ్‌లో 86 పిల్లర్లలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలినట్టుగా కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ నివేదికలో పేర్కొన్నట్టు బరాజ్‌కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే అంశంపై శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో హరీశ గంటన్నరపాటు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక ఎకరాకూ నీళ్లివ్వలేదని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరంపై నిజానిజాలను ప్రజలకు వివరిద్దామని, ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచేందుకు ప్రజా ఉద్యమాలు చేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొట్లాడిన తాము తాటాకు చప్పుళ్లకు భయపడబోమని స్పష్టంచేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాజాప్తా హాజరవుతామని చెప్పారు.నాడు 50 టీఎంసీల సామర్థ్యంతో మల్లన్నసాగర్ రిజర్వాయర్ చేపడితే భూకంపాలు వస్తయని అనేకమంది రాజకీయం చేసింద్రు. కరెంటు చార్జీలు భారమని గగ్గోలు పెట్టింద్రు. కమిషన్లకు వెళ్లి మరీ ఫిర్యాదులు చేసింద్రు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం 150 టీఎంసీల సామర్థ్యంతో బొల్లంపల్లి రిజర్వాయర్ కడుతుంటే ఒక్కరూ మాట్లాడరు.

## రాజధానిపై కుట్రలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు

ఆధ్యాత్మిక సంపదను విస్మరించవద్దు. రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన వారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీలు, 14శాతం బీసీలు ఉన్నారు. రాజధానిపై కుట్రలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు. విశ్లేషకుడి ముసుగులో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర ఉంది. ఇలాంటి కుట్రలను ప్రజలు, అధికార యంత్రాంగం లోతుగా విశ్లేషించాలి. రాజధానిని, అక్కడి మహిళలను అవమానించేందుకు కుటిల యత్నం" అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, పద్మవిభూషణ్ రామోజీరావు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళు లర్పించారు.ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ప్రజాపక్షం వహిస్తూ అక్షర సమరం సాగించి.. మీడియా రంగంలో మేరునగధీరుడిగా నిలిచారు రామోజీరావు. ఎన్నో ఒత్తిళు ,, వేధింపులు ఎదురైనా ఎక్కడా తలొగ్గక..తను ఎంచుకున్న బాటలో ధైర్యంగా ముందడుగు వేశారు. రామోజీరావు అస్తమించి ఏడాది పూర్తయినా.. ఆయన అందించిన స్ఫూర్తి కొనసాగుతోంది. వారికి మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నా"అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఒక టెలివిజన్ ఛానెల్‌లో విశ్లేషకుడి ముసుగులో ఒక వ్యక్తి చేసిన తీవ్ర వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు అమరావతి ప్రాంత మహిళలను, ఈ నేల చారిత్రక, ఆధ్యాత్మిక, బౌద్ధ వారసత్వాన్ని అవమానించేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు."ఆ మాటలను ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలుగా చూడవద్దు. ఆ ఛానెల్ కూడా... ఆ వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు, అవి సదరు వ్యక్తి అభిప్రాయం, మాకు మహిళలంటే ఎంతో గౌరవం అంటూ తప్పించుకోలేదు. వాటిని ప్రసారం చేయడమే కాదు... చర్చ సందర్భంలో కనీసం ఖండించి, తప్పుబట్టలేదు. అంటే ఆ చర్చ వెనుక... నీచ భాషతో రాజధాని ప్రాంతాన్ని, అక్కడ నివసిస్తున్న మహిళలను, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని, విలసిల్లిన బౌద్ధాన్నీ అవమానించి అవహేళన చేయాలనే కుటిల యత్నం దాగి ఉందనే విషయాన్ని అందరూ గుర్తించాలి" అని స్పష్టం చేశారు.

ఆచార్య నాగార్జునుడు కాలంలో విలసిల్లిన బౌద్ధం

అమరావతిపై నీచ ప్రచారానికి దిగిన వ్యక్తులకు, ముఠాలకు కనీసం ఆ ప్రాంత చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక విశేషాలు కూడా తెలియవు అనిపిస్తోంది. మౌర్యులు, ఇక్ష్వాక రాజుల శాసనాలు లభ్యమయ్యాయి. కాకతీయులు ఈ ప్రాంతంలో శాసనాలు వేయించారు. బౌద్ధం విలసిల్లిన నేల అని చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ రచనలు చెబుతున్నాయి. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రాంతమిది. మహాయాన బౌద్ధం ముఖ్య సంప్రదాయంగా ఆ ధర్మం విస్తరించింది. ఆ సంప్రదాయంతోపాటు ఇతర సంప్రదాయాలూ ఇక్కడ ఆదరణ పొందాయి. కాబట్టే ఈ ప్రాంతాన్ని బౌద్ధులు పవిత్రంగా భావిస్తారు. నాటి అమరావతి శిల్పకళారీతి.. బౌద్ధం విస్తరించిన శ్రీలంక, ఆగ్నేయాసియా దేశాల్లో అదరణ పొందింది. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంపై నీచ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు- ఆ ధర్మాలను విశ్వసించేవారి గురించి ఎప్పుడైనా ఆలోచించారా?

కుల ముద్రలు వేశారు... మహిళలను అవమానిస్తున్నారు

రాజధానిపై గత పాలకుడు, ఆయన సహచరులు కుత్సితమైన వ్యాఖ్యలు చేస్తూ అమరావతి ప్రతిష్ఠను దిగజార్చాలని చూశారు. రాజధానిని శ్మశానంతో పోల్చారు. కుల ముద్ర వేశారు. భూములు ఇచ్చిన రైతులు దీక్షలు చేస్తే తమ రాజకీయ బలంతో అణచివేసే ప్రయత్నం చేసి కేసులుపెట్టి వేధించారు. రాజధాని కోసం భూములు ఇచ్చినవారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల రైతులు ఉన్నారు. తాము భూములు ఇచ్చాము, రాజధాని ఇక్కడే ఉండాలని దీక్షలు చేసిన సదరు సామాజిక వర్గంవారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి ఇక్కట్ల పాల్జేసింది గత ప్రభుత్వం. 14 శాతం బీసీ రైతులు, 20 శాతం రెడ్డి సామాజిక వర్గం, 18 శాతం కమ్మ, 9 శాతం కాపు, 3 శాతం ముస్లిం రైతులు భూములు ఇచ్చారు.టీవీ ఛానెల్ ద్వారా రాజధాని ప్రాంత మహిళలపై నీచ వ్యాఖ్యలు చేయించారు. అంటే అక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాల మహిళలందరినీ అవమానించడమే కదా? అమరావతి ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను అవహేళన చేయడమే కదా?ఈ ప్రాంతంపై కక్షపూరితంగా, ప్రజా రాజధానిగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంపై చెడు ముద్ర వేయడమే ఆ ముఠా దురుద్దేశంగా కనిపిస్తోంది. ఈ విధంగా కుట్రలు చేసి దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్నవారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. నీచ వ్యాఖ్యలు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలకు పోలీసులు ముందుకు వెళతారు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో మహిళలు, బాలికలకు భద్రత కరువు

అనంతపురంలో ఇంటర్మీడియెట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా, రక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ, భద్రత లేకుండాపోయింది. శాంతిభద్రతల నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఫల్యం ఇలాంటి దారుణాల రూపంలో ప్రతిరోజూ కనిపిస్తూనే ఉంది. అనంతపురంలో ఇంటర్మీడియెట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయిని అత్యంత దారుణంగా హత్య చేశారు. తమ కుమార్తె కనిపించడం లేదని ఈ నెల 3న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ అమ్మాయిని రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఆరు రోజుల తర్వాత కూడేరు మండలం బ్రాహ్మణపల్లె సమీపంలో తన్మయి మృతదేహాన్ని గుర్తించారు. తన్మయి హత్య పూర్తిగా యంత్రాంగ వైఫల్యమే. ఒక అమ్మాయి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పుడు అక్కడ పోలీసులు ఏం చేస్తున్నారు? ప్రభుత్వం ఏం చేస్తోంది? ఆరు రోజుల క్రితం ఫిర్యాదు వచ్చినా సరే ఎందుకు పట్టించుకోలేదు? అసలు రాష్ట్రంలో కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపు మీద దృష్టి ఉందా? కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు, డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. ఈ ప్రభుత్వానికి ప్రజల రక్షణ పట్ల బాధ్యత అనేది ఉందా? తన్మయి హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం బాధ్యత వహించాలి' అని నిప్పులు చెరిగారు. ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వివరణతో బీజేపీకి సంబంధం లేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. కాళేశ్వరం కమిషన్ బీజేపీ వైఖరి ఏమిటని ఈటలను అడగలేదని స్పష్టం చేశారు. "ఈటల స్టాండ్.. బీజేపీ స్టాండ్ కాదు. ఆయన బీజేపీ ఎంపీగా అక్కడ హాజరుకాలేదు. బీఆర్ఎసలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో అదే చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తనకు తెలిసినదేమిటో కమిషన్ ఎదుట చెప్పారు. తప్పు చేయలేదు కాబట్టి ధైర్యంగా విచారణకు వెళ్లారు" అని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చింది నిజమా? కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కమిషన్‌ను కలుస్తామని, తమ వైఖరి చెబుతామని వెల్లడించారు. చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ బయటికి వచ్చి ప్రాజెక్టు ఎంతవరకు ఉపయోగకరమో చెప్పాలని సవాల్ చేశారు.తుమ్మల నాగేశ్వర్‌రావు ఆల్ పార్టీ మంత్రి. ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో చేరి ఆయన మంత్రిగా కొనసాగుతారు" అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, టీడీపీ ప్రభుత్వాల్లో కూడా తుమ్మల మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై ఏర్పాటైన విచారణ కమిషన్ ముందు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అబద్ధాలు చెప్పారన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

అఖండ భూమి
మంగళవారం 10 - 06 - 2025

# వాగు పోరంబోకు అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము

## తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్





**చిలకలూరిపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** మురికిపూడి గ్రామ పరిధిలోని వాగు పోరంబోకు అసైన్డ్ భూములు క్రయ విక్రయాలు జరిపిన అన్యాక్రాంతం చేసే ప్రయత్నం చేసిన ఆక్రమణలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం అని తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలోని మురికిపూడి గ్రామములో ఉన్న బొటు వీరాంజనేయ స్వామి వారి గుడి వెనుక కొండ పక్కనే ఉన్న సర్వే నెంబర్ 33-1-%%11 లో 128 ఎకరాల 72 సెంట్లు వాగు పోరంబాకు స్థలము , ఆ స్థలములో 68 ఎకరాలు సుమారుగా 1953 సంవత్సరములో 60 మంది పేద ప్రజలకు సాగు చేసుకుని నిమిత్తము పట్టాలు ఇచ్చి ఉన్నారు . మిగతా 60 ఎకరాలు గవర్నమెంట్ వారి ఆధీనంలో ఉంది . ఈ భూమిలో గ్రానైట్ నిలువలు ఉన్నాయి . అని పేద ప్రజలకు ఇచ్చిన 68 ఎకరాల పక్కనే గ్రానైట్ తవ్వుతుండగా గ్రామములోని కొంతమంది దొంగ పట్టాలు పుట్టించి 68 ఎకరాలలో మాకు కూడా పట్టాలు ఇచ్చినారు అని కోర్టు లో రిట్ పిటిషన్ వేసి ఉన్నారు.నిన్న ఉదయము మురికిపూడి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త అయిన జమ్మలమడుగు ఆదిబాబు, వయసు 50 సంవత్సరాలు కులము ఎస్సీ- మాల అను అతను జేసిబి తో 128 ఎకరాలు చుట్టూ మట్టితో కట్టలు వేసి గ్రామంలోని వైసీపీ నాయకులు ఆక్రమించే ప్రయత్నంలో ఉన్నారనే సమాచారంతో సోమవారం నాడు మధ్యాహ్నము 1:30 గంటలకు చిలకలూరిపేట మండల తహశీల్దార్ మహ్మద్ హుస్సేన్ రెవెన్యూ రికార్డుల ఆధారంగా అసైన్డ్ భూములను పరిశీలించిన అనంతరం ఇది వాగు పోరంబాక ప్రభుత్వ అసైన్డ్ భూమి ఎవరు కొనటానికి అమ్మటానికి వీలు లేదు అలా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆక్రమణలకు పాల్పడిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్ , రెవెన్యూ అర్ ఐ రమీజా , మండల సర్వేయర్ గ్రామ ప్రజలు మొదలైన వారు పాల్గొన్నారు.

# 5,6,7,వ సచివాలయల పరిధిలో ఘనంగా యోగ దినోత్సవం..



ర్యాలీలో పాల్గొన్న ముసిపల్ చైర్మన్ షేక్ రఫాని టిడిపి నాయకులు..

**చిలకలూరిపేట జూన్ 09 ( అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర-2025' పేరుతో మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు చిలకలూరిపేట పట్టణంలోని (గుర్రాల చావడి) 5,6,7,వ సచివాలయం పరిధిలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యోగ యొక్క ప్రాముఖ్యత యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు,అది మనస్సు, శరీరం, మరియు ఆత్మను ఏకం చేసే ఒక సమగ్ర జీవన విధానం.వేల సంవత్సరాల చరిత్ర కలిగిన యోగ, ఆధునిక జీవనశైలి వల్ల కలిగే అనేక సమస్యలకు ఒక అద్భుతమైన పరిష్కారం అని అన్నారు.అనంతరం రాష్ట్ర టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా మాట్లాడుతూ... యోగ అంతర్గత ప్రశాంతతను, ఆత్మజ్ఞానాన్ని పొందడానికి ఒక మార్గం. ఇది మన నిజమైన "నేను"ని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది అని అన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ మాట్లాడుతూ యోగ మనస్సు, శరీరం, ఆత్మల మధ్య సమతుల్యతను సాధించి, సంపూర్ణ జీవనానికి మార్గం సుగమం చేస్తుంది.యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ జీవనశైలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి,షేక్ అజారుద్దీన్. ఎస్ ఎం కమల్ బాషా. షేక్ జానిబాష. షేక్ రసూల్, అబ్దుల్లా. షేక్ కరీముల్లా. మజారుద్దీన్, సయ్యద్ రఫీ.హనీఫ్ బి. సయ్యద్ సలాం.పుల్లారావు,సయ్యద్ హుస్సేన్,మస్తాన్ వలి. అయబ్ ఖాన్.కోటి.సుభాని.బాలాజి.ఆయా సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేపు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయాన్ని జీయర్ స్వామి సందర్శన

### ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి" డివిడి ప్రసాదు"






**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** పెద మాకవరం గ్రామంలో నూతనంగా అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయాన్ని బుధవారం శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి సందర్శించనున్నట్లు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి (ఆలయ కమిటీ), డివిడి ప్రసాద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డివిడి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో రామరాజుపాలెం మాకవరం గ్రామాల మధ్య ఉండే శ్రీ మోదమాంబ ఆలయం జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో తొలగించినందున నూతనంగా మోదమాంబ ఆలయాన్ని దాతల సహకారంతో నిర్మించడం జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. దీంతో ఆలయాన్ని శ్రీ త్రిదండి రామానుజ జియర్ స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి శ్రీ తిరగండి రామానుజ జీయర్ స్వామి ఆశీస్సులు ,తీర్థప్రసాదాలు స్వీకరించగలరని ప్రసాద్ తెలిపారు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ ..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పాఠశాలలు జూన్ 12 నుండి ప్రారంభం అవుతున్నందున పాఠశాల యొక్క స్థితిగతులను మండల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవోలు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా పెంచల మంజూరు తదితర అంశాలపై అర్జీలు ఈరోజు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 50 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్ ,కామారెడ్డి ఆర్ డి ఓ వీణ , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాబా పూర్ లో చే పట్టిన భూభారతి ఉత్సవాలు భూభారతి చట్టాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం రైతులకు ఇది ఒక్క మంచి అవకాశం అని ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఒక అవకాశం

### భూ సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం'






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి భీంగల్,, జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలంలోని బాబా పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నాడు భూ భారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు.తహశీల్దార్ మొహమ్మద్ షబ్బీర్.ఆధ్వర్యంలో రైతుల నుంచి.భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కారిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతుకు భూ సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు రెవెన్యూ శాఖ రైతుల కోసం పనిచేస్తుందని తహసిల్దార్ చెప్పడం జరిగింది. ఏదైనా భూ సమస్య ఉంటే మధ్యవర్తి వ్యక్తులకు నమ్మద్దు అని తహసిల్దార్ రైతుల సూచించారు ఏ సమస్య అయినా భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ఇచ్చిన తర్వాత సర్వే చేసి రైతులకు న్యాయం జరిగేలా చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు యువ రైతు రాడే మురళి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అవకాశాన్ని ఇచ్చిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని యువ రైతు రాడే మురళి రైతుల పక్షాన మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ ఐ మల్లేష్, %= ఆ% సాయ గౌడ్, దిలీప్ సీనియర్ అసిస్టెంట్ సృజన, బాబా పూర్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ సూర్జిల్ బాబా పూర్ మాజీ సర్పంచ్ మొహమ్మద్ అతీక్ హిర్దోస్ కాంగ్రెస్ నిజాంబాద్ జనరల్ సెక్రెటరీ మెహరాజ్ కలీం సీనియర్ నాయకుడు సొసైటీ డైరెక్టర్ శీన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అజార్ హకీం సమీర్ కలీం రెహమాన్ నాయకులు రెవెన్యూశాఖ, సర్వే అధికారులు,సలహా కమిటీ సభ్యులు మహిళా రైతులు బాబా పూర్ గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల కళ్యాణ మహోత్సవం

### జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు..

### 700 మందికి అన్న ప్రసాద వితరణ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల కళ్యాణ మహోత్సవాన్ని ప్రణయ దాసాజీ గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గణపతి పూజ,గౌరీ పూజ,పాదుక పూజా కార్యక్రమం,అమ్మ భగవాన్ కల్యాణ మహోత్సవాన్ని భక్తుల కోలాహలం మధ్య నిర్వహించడం జరిగింది.ఈ రోజును బాంధవ్యాల దినోత్సవం గా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమానికి దాతలుగా డాక్టర్ నాగేశ్వరరావు సులోచన ఎల్లారెడ్డి,లైఫ్ హాస్పిటల్ ఎండి ముజీబుద్దిన్,శ్రీ ఆర్యభట్ట విద్యాసంస్థల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి,చీకోటి వెంకటేష్ విజయ నిజామాబాద్,మ్యాడం వెంకటేష్ హేమలత,వసుధ హోటల్ వేణువాణి,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్,పబ్బ స్వప్న వేణు,కామారెడ్డి న్యూరో హాస్పిటల్ నిర్వాహకులు చీకోటి అశోక్,పులగం రాఘవరెడ్డి లు సహకరించడం జరిగింది.దాతలకు ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్,డాక్టర్ బాలు,ఎర్రం సూర్యకాంతం, దిగంబర్,పప్పుల శ్రావణి,పబ్బ జ్యోతి,పాత స్వరూప లు పాల్గొనడం జరిగింది.

## డా, ఇస్మాయిల్ కి భారత్ ప్రతిభ నోబెల్ అవార్డు

### సేవారత్న డాక్టర్ షేక్ ఇస్మాయిల్ భారత్ ప్రతిభ నోబెల్ అవార్డు అందజేత




**యర్రగొండపాలెం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం వెనుకబడ్డ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి డాక్టర్ షేక్ ఇస్మాయిల్ కి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రీ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో "సెలబ్రేషన్ ఆఫ్ తెలంగాణ ఫార్మేషన్ డే అన్యువల్ అవార్డు" 2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సినినటులు బాబు మోహన్ చేతుల మీదుగా సామాజిక సేవలను గుర్తించి భారత్ ప్రతిభ నోబెల్ అవార్డు పురస్కారాన్ని అందజేశారు.బాబు మోహన్ డాక్టర్ షేక్ ఇస్మాయిల్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలుస్తున్నారని ఆయన సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజ్, వేణుగోపాల్, శర్మ, దొరై స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి మూడవ వార్షికోత్సవం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చమ్మచింత కూడలి వద్ద లక్ష్మీ గణపతి ఆలయం నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకములు పూజలు నిర్వహించారు భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు వేద పండితులు శర్మ భక్తులకు తీర్థప్రసాదములు అందించి ఆశీర్వ చనాలు అందించారు అనంతరం ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు

## బొద్దాంలో యోగాంధ్ర ర్యాలీ




**వేపాడ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బొద్దాం గ్రామంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కె భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యోగాంధ్ర ర్యాలీలో గ్రామ సర్పంచ్ యర్రా రామ సత్యవతి పాల్గొని యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందిని కావున ప్రతి ఒక్కరూ యోగాను అవలంబించాలని సూచించారు. గ్రామ పుర విధుల్లో ర్యాలీ నిర్వహించి యోగపై గ్రామస్తులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రామలక్ష్మి అంగనవాడి కార్యకర్త అరుణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ







**వేపాడ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** మానవుని సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే యోగాతోనే సాధ్యమవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో సోమవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జంట గ్రామాలైన వేపాడ వల్లంపూడి సచివాలయం పరిధిలో యోగ కార్యక్రమం నిర్వహించి హై స్కూల్ నుండి వల్లంపూడి సచివాలయం మీదుగా వేపాడ సచివాలయం వరకు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించి యోగా గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ మే 21 నుండి యోగ కార్యక్రమం జరుగుతుందని, అలాగే జూన్ 21న విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. యోగ చేయడం వలన శరీరం ఆరోగ్యంగా ఉంచడంతోపాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని. అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం కలుగుతుందని తెలియజేశారు. అలాగే ఈ నెల 13న మండల స్థాయిలో భారీగా యోగాంధ్ర అవగాహన ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ మహేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## చురుగ్గా సోంపురం తోటకల్లాల రోడ్డు పనులు

### రూ.60లక్షలతో 1.50 మీటర్ల మెటల్ గ్రావెల్ పనులు



**వేపాడ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన తోటకల్లాలకు మెటల్ రోడ్డు పనులను చురుగ్గా సాగుతున్నాయి. సోంపురం ఆర్ అండ్ బి రహదారి నుండి తోటకల్లాల వరకు 1.50 మీటర్లు మేరా ఈ రోడ్డు నిర్మాణానికి శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి చొరవతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ.60లక్షలు మంజూరు చేయగా మండల ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణ మూర్తి, ఈ పనులను చేయిస్తున్నారు. ముందుగా ఆర్ అండ్ బి రహదారి నుండి తోట కల్లాల వరకు మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టి అవసరమైన చోట పైపు కల్వర్టులు నిర్మించి కాంక్రిట్ తో రక్షన గోడలు నిర్మిస్తున్నారు. అలాగే మెటల్ రోడ్డు వేయడం జరుగుతుందన్నా రు. దీంతో దశాబ్దాల కల నెరవేరుతుందని తోటకల్లాల రైతులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పనులను మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి జనసేన పార్టీ నాయకుడు జొన్నపల్లి సత్తిబాబు పి.ఆర్, వర్క్ ఇన్స్పెక్టర్ కుమార్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## అబ్దుల్ కలామ్ ప్రతిభా ప్రతిభా పురస్కారం అందుకున్న విజేత విద్యాలయం

### రాచూరి ప్రియ రంజిత





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** అబ్దుల్ కలామ్ ప్రతిభా ప్రతిభా పురస్కారాన్ని బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ చేతుల మీదగా విజేత విద్యాలయం రెడ్డిపాలెం విద్యార్థిని రాచూరి ప్రియ రంజిత ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారుప్రభుత్వం ప్రకటించిన డా:ఎ. పి. జె. అబ్దుల్ కలామ్ ప్రతిభా అవార్డుకు విజేత విద్యాలయం రెడ్డి పాలెం సెంటర్ పిట్టలవాని పాలెం మండలం పాఠశాల విద్యార్థిని రాచూరి. ప్రియ రంజిత ఎంపికయింది అని విజేత విద్యాలయం ఉపాధ్యాయులు సిబ్బంది యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు తెలిపారుఈ ప్రతిభా అవార్డులు ప్రారంభించిన సంవత్సరం నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం విజేత విద్యాలయం విద్యార్థులు గెలుస్తూనే విశేషంగా చెప్పవచ్చు.

# రైతులకు ఖరీఫ్ పంట విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు

నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా చర్యలు చేపట్టాలి.

అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి.

యూరియా, డాప్ వంటి ఎరువుల కొరత రాకుండా చూడాలి.

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభం అయిన సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సమీక్షా సమావేశం ఏర్పాటు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈ రైతులకు ఖరీఫ్ పంటకి విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనీ, విత్తనాల కొరత ఏర్పడకూడదు అని నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా చర్యలు చేపట్టాలనీ అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలనీ రైతులకు ఏమైనా అపోహలు ఉంటే తొలగించాలని అన్నారు. యూరియా, డాప్ వంటి ఎరువుల కొరత రాకుండా చూడాలనీ అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువుల కొరత , విత్తనాల కొరత వంటి ఏ సమస్య రావొద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు ప్రత్యేక బస్సు

ఈనెల 27న. పుణ్యక్షేత్రాలను దర్శించుకోండి..

1500 లకే రెండు దర్శనాలు

ఆర్మూర్ డిపో మేనేజర్ రవికుమార్..






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పుణ్యక్షేత్రాలైన యాదగిరిగుట్ట, స్వర్ణ గిరి రెండు తీర్థయాత్రలు 36 సీట్లు గల (సూపర్ లగ్జరీ) బస్సు ఈనెల 27న. శుక్రవారం ఉదయం ఆర్మూర్ డిపో నుండి ప్రత్యేక బస్సు బయలుదేరుతుందని డిపో మేనేజర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 1500 రూపాయలకే రెండు పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చన్నారు. ఉదయం 6:00 గంటలకు డిపో నుండి బయలుదేరి 10:00 గంటలకు యాదగిరిగుట్ట చేరుకుంటుందని, దర్శనం అనంతరం భోజన విరామం తర్వాత తిరిగి 2:00 గంటలకు స్వర్ణ గిరి బయలుదేరి 2:40 నిమిషాలకు చేరుకుని అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు స్వర్ణ గిరి నుండి బయలుదేరి ఆర్మూర్ చేరుకుంటుందన్నారు. కావున ఆర్మూర్, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సురక్షితమైన ఆర్టీసీ బస్సులో పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని డిపో మేనేజర్ రవికుమార్ కోరారు.

# యడ్లపాడులో వాహన తనిఖీలు ఐదు వాహనాలకు రూ.3వేల జరిమానా



**చిలకలూరిపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని యడ్లపాడు మండల కేంద్రమైన యడ్ల పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ట్రాఫిక్ నియమావళుల అమలు కోసం పోలీసులు ప్రత్యేకంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రయాణికులను అనధికారికంగా రవాణా చేస్తున్న ఐదు ట్రాన్స్‌పోర్టు వాహనాలను గుర్తించి, మోటారు వాహన చట్టం ప్రకారం ఆయా వాహనాలకు రూ.3వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ టి శివరామకృష్ణ మాట్లాడుతూ, ప్రయాణికుల ప్రాణాలను లెక్కచేయకుండా నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు ఇకపై మరింత కఠినంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన "షైనింగ్ స్టార్" అవార్డులు పొందిన నలంద స్కూల్ విద్యార్థులు






**యర్రగొండపాలెం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** 2024-2025 సంవత్సరం నలంద స్కూల్ పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి షైనింగ్ స్టార్ అవార్డ్స్ కు ఎంపికైన మన నలంద విద్యార్థులు పోలేబోయిన లోకేష్ మరియు కొత్తపల్లి విక్రమ్ లకు ఒంగోలు పట్టణం నందు జరిగిన ఫెలిసిటేటింగ్ షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, ఒంగోలు జిల్లా విద్యాశాఖ అధికారులు, యర్రగొండపాలెం విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా ఇరవై వేల రూపాయలు నగదు బహుమతి , మెడల్ మరియు ప్రశంశ పత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పద్మజ ఓబులరెడ్డి గారు, డైరెక్టర్ మేకల రామకృష్ణ రెడ్డి గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెమ్మ సాయి చంద్రహాస రెడ్డి గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియచేయడం జరిగింది

# కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్" అవార్డులు అందుకు రెయిన్బో స్కూల్ విద్యార్థులు







**యర్రగొండపాలెం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** 2025లో నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అద్భుత ప్రతిభను చాటుతూ రాష్ట్ర స్థాయిలో కూడా తమ ప్రతిభను రుజువు చేసుకున్నారు యర్రగొండపాలెం రెయిన్ బో స్కూల్కు చెందిన విద్యార్థులు.ఆ పాఠశాలలో పదవ తరగతి చదివిన కె. విష్ణు వర్ధన్ రెడ్డి మరియు ఆర్. హిమశ్రీ బాయిలు ఉత్తమ మార్కులు సాధించి ప్రభుత్వ పరంగా ప్రకటించబడిన "షైనింగ్ స్టార్" అవార్డులకు ఎంపికయ్యారు.విద్యారంగంలో ప్రతిభను గుర్తిస్తూ, విద్యార్థులలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "షైనింగ్ స్టార్" అవార్డులుగా ప్రతిభా పురస్కారాలను ప్రకటించింది. ఇందులో భాగంగా ఎంపికైన ప్రతిభావంతులైన విష్ణు వర్ధన్ రెడ్డి, హిమశ్రీ బాయి లకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం ప్రత్యేకంగా సత్కారం నిర్వహించారు. ఈ అవార్డు ద్వారా విద్యార్థులకు పురస్కారంగా రూ 20వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, గుర్తింపు మెడల్ లభించింది. కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఈ విద్యార్థులు తమ విజయాన్ని తమ గురువులకు, తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.వీరి గౌరవాన్ని చూసి రెయిన్ బో స్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్వంగా భావిస్తూ, ఈ స్ఫూర్తిని అనుసరించి మరిన్ని విద్యార్థులు పైకి రావాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగ అభివృద్ధికి ఇది ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. అతి తక్కువ వయసులోనే అంతటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఈ విద్యార్థుల విజయం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.

# పారిశుధ్య కార్మికుల సేవలను ఆకాశానికి ఎత్తేయడం కాదు..!

వారి కష్టాలు పట్టించుకోండి ... వారి బాధలను ఆలకించండి

మరమత్తులకు గురైన పుష్క్యాట్‌లు.

పట్టించుకోని అధికారులు

చెత్త సేకరణే ఇక్కడ పెద్ద సమస్య







**చిలకలూరిపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** అందరూ వీరిని పొగిడేవారే. వీరు చేస్తున్న పనిని ప్రశంసిస్తూ ఆకాశానికి ఎత్తేవారే. కాని వారి కష్టాల గురించి ఎవరికీ సానుభూతి ఉండదు. వారి పరిస్థితులను మెరుగు పరుద్దామన్నా ఆలోచన ఉండదు. వ్యాధులొస్తే వైద్యులు రక్షిస్తారు. అసలు రోగాలు వ్యాప్తి చెందకుండా సమాజాన్ని కాపాడే ప్రయత్నం చేసేవారిలో పారిశుధ్య కార్మికులు ముందువరుసలో నిలుస్తారు. ప్రజారోగ్యంలో కీలక పాత్ర పోషించే పారిశుధ్య కార్మికుల కష్టాలపై కనీస శ్రద్ధ చూపడంలేదు. వేర్వేరు అడంబరాలకు ప్రజా ధనాన్ని లక్షలు వెచ్చించే అధికారులు పారిశుధ్య కార్మికులు అనునిత్యం పనిచేసే పుష్క్యాట్లు కొత్తవి కొనుగోలు చేయాలన్న అలోచన చేయకపోవడం విస్మయం కలిగిస్తుంది. గత రెండు సంవత్సరాల కాలం నుంచి పుష్క్యాట్లు మరమత్తులకు గురయ్యాయని, కొత్తవి కొనుగోలు చేయాలని మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు అప్పట్లో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అదిగో కొనుగోలు చేస్తున్నాం.. ఇదిగో కొనుగోలు చేస్తున్నాం.. అంటూ ఇలాగే నెట్టుకువచ్చారు.

**పెరిగిన పని ఒత్తిడి...**

చిలకలూరిపేట పట్టణంలో జనభా పెరిగింది. పట్టణం వేగంగా విస్తరించింది. కొత్త కొత్త నిర్మాణలు వెలిశాయి. రోజుకు 34వార్డుల పరిధిలోనే తీసుకుంటే సుమారు 60 టన్నుల చెత్త వెలువడుతుంది. అయినా 15 ఏళ్ల కిందట ఉన్నంతమంది కార్మికులే ఇప్పటికీ పని చేస్తున్నారు. ఒక్కో వీధిలో కాల్వలను శుభ్రం చేయడానికి ఇద్దరు, వ్యర్థాలను ఎత్తడానికి ఇద్దరు, ఊడ్చడానికి ఇద్దరు చొప్పున ఆరుగురు, వార్డులోని మూడు వీధులకు కలిపి 18 మంది అవసరం అవుతారు. అయితే ఇప్పుడు ముగ్గురు నలుగురుకు మించి కేటాయించడం లేదు. ప్రతి 10 వేల మంది జనాభాకు 28 పారిశుధ్య కార్మికులు ఉండాలన్నది నిబంధన. కానీ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అరకొర సిబ్బంది.. వారూ ప్రైవేటు కూలీలే కావడం గమనార్హం. పట్టణంలో 700 మంది పారిశుధ్య కార్మికులు అవసరమవుతారనేది అంచనా కాగా ప్రస్తుతం 305 మంది ఉన్నారు. వీరిలో 38 మందే శాశ్వత కార్మికులు. ఇంతటి తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్న కార్మికులకు చెత్త సేకరించి,వాటిని తరలించే పుష్క్యాట్‌లు సక్రమంగా లేకపోవడం విశేషం.

**క్షేత్రస్థాయిలో కార్మికుల కష్టాలను పరిశీలించండి..**

అధికారులు, క్షేత్రస్థాయిలో వెళ్లి కార్మికులు అనుభవిస్తున్న కష్టాలను పరిశీలిస్తే వారి బాధలు అవగతమౌతాయి. ఇళ్ల నుంచి సేకరించిన మరమత్తులకు గురై కదలనని మెరాయిస్తున్న పుష్క్యాట్‌లతో తోసుకుంటూ వెళ్లడం ఎంతటి ఇబ్బందో పాలకులు దృష్టి సారించాలి. తప్పని సరి పరిస్థితుల్లో వాటిని మేస్త్రులు, కార్మికులు సొంత నిధులు వెచ్చించి మరమత్తులు చేసుకోవడం అదనపు భారంగా మారుతుంది. మరోవైపు కార్మికులకు రక్షణ పరికరాలైన మాస్కులు, గ్లౌజులు, కొబ్బరినూనె, చెప్పులు, యూనిఫాం వంటివి ఎప్పుడు ఇస్తారో.. ఎవరికి తెలియని బ్రహ్మ రహస్యం. మరోవైపు పుష్క్యాట్‌లలో ఉండే డస్టు బిన్‌లు లేకపోవడంతో చెత్త నిల్వ చేసే కేంద్రాల్లో వేసినప్పుడు ట్రాక్టర్ వచ్చి చెత్త సేకరించే వరకు వ్యర్థాలు చుట్టు పక్కల పరిసరాల్లో పోగవడం వివాదాలకు దారి తీస్తుంది.ఇప్పటికైనా అధికారులు, పాలకులు పారిశుధ్య కార్మికుల కష్టాలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు.

# కొమ్మినేని, కృష్ణంరాజులకు శిక్ష పడితేనే పేటీఎమ్ బృందం నోళ్లు మూతపడతాయి: మాజీమంత్రి ప్రత్తిపాటి



పాత్రికేయులమంటూ.. చర్చలు.. కార్యక్రమాల పేరుతో పరిధి దాటి వ్యవహరించేవారు ఇకనైనా ఆలోచించాలి.

సాక్షి ఛానల్ చర్చా కార్యక్రమం.. జర్నలిస్ట్ కృష్ణంరాజు వ్యాఖ్యలపై జగన్ స్పందించకపోవడం సిగ్గుచేటు.

తన మనసులోని భావాలే తన ఛానల్ ద్వారా వ్యక్తపరుస్తున్నారన్న భావనలో జగన్ ఉన్నాడనే సందేహం కలుగుతోంది.

**చిలకలూరిపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** ఎంతలా నోరు పారేసుకున్నా, ఎవరూ ప్రశ్నించడం లేదని.. తమ వెనక పెద్ద తలకాయలున్నాయని, తమను ఎవరూ ఏమీ చేయలేరన్న అహంకారం, గర్వం ఎవరినైనా, ఎప్పటికైనా సరే నేలచూపులు చూసేలా చేస్తాయి. అందుకు ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నామనే విషయం మరిచి, బరితెగింపు వ్యాఖ్యలు చేసినప్పుడు ఉన్న ధైర్యం... ఆ వ్యాఖ్యల ప్రభావం వల్ల కలిగే ఫలితాలు, అనర్థాలు ఎదుర్కొనేటప్పుడు కూడా ఉండాలి. అలా కాకుండా నాలుగ్గోడల మధ్య, కెమెరాల ముందు వీరత్వం ప్రదర్శించి, విచ్చలవిడిగా నోటికి పనిచెప్పి, పరిస్థితి చేయిదాటాక.. అంతా పాలకుల కుట్ర. తామే తప్పు చేయలేదనడం నోరుపారేసుకున్న వారి అసమర్థత, పిరికితనం కాదా? లక్షల మంది చూస్తున్నారనే కనీస స్పృహ లేకుండా సాక్షి స్టూడియో నుంచి ప్రసారమవుతున్న ప్రత్యక్ష చర్చావేదికలో, రాజధాని అమరావతిని, ఆ ప్రాంత మహిళల్ని తూలనాడటం నేరం కాదా? చేసింది తప్పని తెలిసీ, మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ చట్టప్రకారం ప్రజాఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వంపై నిందలేయడం, వ్యవస్థలదే తప్పు అనడం వారి విపరీత పోకడలకు పరాకాష్ట. చేసిన తప్పు ఒప్పుకోలేని,.. జరిగిన దానికి క్షమాపణ కోరలేని స్థితిలో ఉండి, ప్రజల ఆకాంక్షల ప్రకారం నడుచుకునే వ్యవస్థలపై ఎదురుదాడి చేయడం సదరు పేటీఎమ్ పనిమంతులకే చెల్లింది. తన నోటిదురుసుతనం, వెకిలి చేష్టలతో చివరకు జైలుగోడల మధ్యకు చేరే వరకు పరిస్థితి తెచ్చుకున్నందుకు కొమ్మినేని శ్రీనివాసరావు సిగ్గుపడాలి. జర్నలిస్ట్ ముసుగేసుకున్న పెయిడ్ పెర్ఫార్మర్ కృష్ణంరాజుని వారించకుండా. మొక్కుబడిగా ఏదో అనేసి చర్చను కొనసాగించడం శ్రీనివాసరావుకు సబబేనా? అప్పుడు చర్చ కొనసాగించినా, తర్వాతైనా ఛానెల్ నిర్వాహకులు, యాజమాన్యంతో మాట్లాడి, శ్రీనివాసరావు జరిగిన దానిపై అమరావతి మహిళలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాడా? అసలు ఆ ప్రయత్నం కూడా చేయకపోవడాన్ని ఏమనాలి? తలబిరుసుతనం, మితిమీరిన అహంకారం, సంకుచిత దుర్బుద్ధితోనే శ్రీనివాసరావు, కృష్ణంరాజు మాట్లాడారని అర్థమైంది. వారు చేసిన తప్పుకు సరైన శిక్ష పడాలి. అప్పుడే భవిష్యత్ లో చర్చావేదికలు...టీవీ షోల పేరుతో.. ఇతర కార్యక్రమాల ముసుగులో మరే సోకాల్డ్ జర్నలిస్ట్ లు అభ్యంతరకర, ఆక్షేపణీయ చర్యలకు పాల్పడకుండా ఉంటారు. తన ఛానల్లో జరిగిన చర్చ.. దానిలో పాల్గొన్న వ్యక్తి చేసిన అసహ్యకర వ్యాఖ్యలపై ఛానల్ అధిపతిగా జగన్ స్పందించలేదు. కానీ కొమ్మినేని అరెస్ట్ మాత్రం ఆయనకు అప్రజాస్వామికంగా, చట్టవిరుద్ధంగా కనిపించడం సిగ్గుచేటు. ఆయన వైఖరి చూశాక, తన అభిప్రాయాలనే తన ఛానల్.. దాని ప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారనే భావనలో జగన్ ఉన్నాడనే సందేహం కలుగుతోంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పోలీస్ స్టేషన్ ని సందర్శించిన

నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కొత్త పోలీస్ స్టేషన్ ని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ సోమవారం సందర్శించి స్టేషన్ లోపల మౌలిక వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించి దీనిపై సంబంధిత డిపార్ట్మెంట్ సిబ్బందితో మాట్లాడి ప్రారంభానికి అన్ని సిద్ధం చేయాలని వారికి వివరించారు ఈ కార్యక్రమంలో నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ భీమరాజు నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బ్రిలియంట్ స్కూల్ పూజా కార్యక్రమాలు



**యర్రగొండపాలెం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్ లో పార్కు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రిలియంట్ స్కూల్ ప్రారంభ పూజా కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఓ మల్లు నాయక్ హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యంతో మాట్లాడారు. పాఠశాలను అన్ని హంగులతో ,మంచి వాతావరణంలో ఏర్పాటు చేయటం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కె కుల్లాయప్ప మాట్లాడుతూ బ్రిలియంట్ స్కూల్ ను అన్ని అనుమతులతో సువిశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థులకు విద్యను బోధించేందుకు అర్హులైన ఉపాధ్యాయులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులకు అవసరమైన మూత్రశాలలు , మరుగుదొడ్లు క్రీడా మైదానం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు .బాలికలకు, బాలురకు విడివిడిగా సౌకర్యాలు కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. అన్ని హంగులతో నూతనంగా అతి తక్కువ ఫీజులతో అందుబాటులోనికి వచ్చిన బ్రిలియంట్ స్కూల్ ను ఆదరించాలని చెప్పారు. అనంతరం ఎంఈఓ మల్లు నాయక్ కు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు,అధికారులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్. డి. సైట్ తాండవ,విద్యార్థులు షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డుకు ఎంపిక



**జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక%శీ%గా పదో తరగతి లో మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన ఎన్. డి. సైట్ తాండవ విద్యార్థులుకు షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డ్స్ పేరిట ఇద్దరు విద్యార్థులు కూనిశెట్టి. దివ్య, శెట్టి. పుష్ప లను ఎంపిక చేసింది. అనకాపల్లి లో పెంటకోట కన్వెన్షన్ హాల్ లో మంత్రి కొల్లు రవీంద్ర గారు, ఎమ్మెల్యే లు సుందరపు విజయకుమార్, కొణతాల. రామకృష్ణ గారు కలెక్టర్ గారు తదితర అధికారులు మధ్య, 20వేల రూపాయలు, మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. ఇందుకుగాను గాను ప్రధానోపాధ్యాయులు ఓ. సత్యనారాయణ గారు, ఎస్. ఎమ్. సి చైర్మన్ రాజుబాబు గారు ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించడం జరిగింది.

# యోగాంధ్ర పై ర్యాలీ




**అనకాపల్లి జిల్లా నాచవరం మండలం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో సోమవారం గ్రామ వార్డు సచివాలయం నుండి యోగాంధ్రపై ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొలగాని రాణి మాట్లాడుతూ యోగాను అందరూ సద్వినియోగం చేసుకోవాలని యోగా వలన ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ యోగ పై దృష్టి సాధించాలని ఆమె అన్నారు అనంతరం గ్రామంలో యోగ గురించి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాపారపు అప్పల నరస గ్రామ ఉపసర్పంచ్ కరక అప్పలరాజు మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు శెట్టి లోవ తెలుగుదేశం పార్టీ నాతవరం గ్రామ అధ్యక్షులు పైల సూరిబాబు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆశ వర్కర్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి లాలం శేషు గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది దాసు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అఖండ భూమి
మంగళవారం 10 - 06 - 2025

## జగ్గంపేటలో యోగ పై అవగాహన ర్యాలీ

ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లాజగ్గంపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో సోమవారం ఉదయం జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ జి.శివ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కల్పిస్తూ అన్ని శాఖల అధికారులు%ష్ట్రఇ% సిబ్బందితో సామూహిక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు.ఈ సందర్భంగా సామూహిక ర్యాలీని జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు.ప్రతిరోజు యోగా చేయడం వల్ల యోగ తోడుంటే మీకు భయం లేదు, రోగము లేదన్నారు.యోగాంధ్ర స్వర్ణాంధ్ర, యోగ భారత్, స్వచ్ఛభారత్ అంటూ నినాదాలతో జగ్గంపేట పంచాయతీ వద్ద నుంచి ఎమ్మెల్యే కార్యాలయం, శ్రీరాంనగర్, నెహ్రూ కాలనీ, జగ్గంపేట మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు,జీను మణిబాబు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, దేవరపల్లి మూర్తి, పాండ్రంకి రాంబాబు, జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డి ఎం భాస్కరరావు, సిడిపిఓ ఎం. పూర్ణిమ, ఏపీఎం ప్రశాంతి, ఏఎన్ఎంలో ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల నాదనీరాజనంలో నృత్య ప్రదర్శన చేసిన ముళ్ళ పూడి ఈశ్వరిని అభినందించిన టిటిడి బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట కు చెందిన నృత్య కళాకారిణి ముళ్ళ పూడి ఈశ్వరిని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సాల్వతో సత్కరించి ఆశీస్సులు అందించారు, ఈనెల 7వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన మండపం నాదనీరాజనంలో కూచిపూడి ప్రదర్శనతో వెంకటేశ్వర స్వామి వారికి నాదనీరాజనం సమర్పించిన చిరంజీవి ఈశ్వరీ ని డాన్స్ టీచర్ ముళ్ళ పూడి విజయలక్ష్మి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కూచిపూడి నాట్యం ప్రదర్శించిన చిరంజీవి ఈశ్వరి జాతీయంగానే అంతర్జాతీయంగా కూడా ప్రదర్శన ఇచ్చి జగ్గంపేటకు మంచి పేరు తీసుకురావాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడప భరత్ బాబు, రేఖ బుల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పప్పుశెట్టిపాలెం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు




**గొలుగొండ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):**అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పప్పు శెట్టిపాలెం గ్రామంలో గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు కు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందు లు పంపిణీ చేశారు అనంతరం వైద్య అధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని చెప్పారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ. బి. జె. వి. ప్రసాద్ స్థానికైనా ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజవాణి దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలి

ప్రజలకి సేవ చేయుటమే ఉద్యోగుల భాద్యత.

భూ సమస్యల కొరకు రెవిన్యూ సదస్సులు వినియోగించు కోవాలి.

గ్రౌండ్ వాటర్ రిసోర్స్ నివేదిక త్వరగా సమర్పించాలి.

జిల్లా కలెక్టర్

తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ద పెట్టి పరిష్కరించాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్ని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకి సేవ చేయటమే ఉద్యోగుల భాద్యత అని, అధికారులు ప్రజల కొరకు అందుబాటులో ఉండి పని చేయాలని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులు , రిజిస్టర్ ల నిర్వహణ, ఫైల్స్ సరైన పద్దతిలో నిర్వహించెందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. భూ సమస్యలకి సమబందించిన ధరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా స్థాయి ప్రజావాణి కి రావాల్సిన అవసరం లేదని జూన్ 20 వరకు ప్రతి గ్రామం లో రెవిన్యూ అధికారులచే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని భూ సమస్యలు ఏమైనా ఉంటే ఆ గ్రామాలలో జరిగే రెవిన్యూ సదస్సులు లో అన్ని డాక్యుమెంట్స్ జత చేసి ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు.కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన మీగడ నర్సింహారావు కుమారుడు చరణ్ కుమార్ భవిత కేంద్రం ద్వారా విద్యను బోధించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ లెవెల్ వాటర్ ఎ స్థాయిలో ఉందో అటవీ శాఖ ద్వారా వర్షం నీటి వినియోగం,వ్యవసాయ శాఖ ద్వారా ఎ పంటలకి ఎంత నీరు వినియోగిస్తున్నారో,ఉద్యానవన శాఖ ద్వారా డ్రిఫ్ట్, మైక్రో ఇరిగేషన్ వివరాలు,నీటిపారుదల ద్వారా చెక్ డ్యామ్ ల వివరాలు,ఆర్డబ్ల్యూఎస్ ద్వారా బోర్ వెల్స్ వివరాలు, ఇండస్ట్రీస్ ద్వారా పరిశ్రమలు ఎంత నీరు నియోగిస్తున్నారో,పంచాయతీరాజ్ మున్సిపాలిటీ లు గ్రౌండ్ వాటర్ రిసోర్స్ వివరాలు 15:రోజులలో సమర్పించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 31,ఎంపిడిఓలకి 11,హౌసింగ్ శాఖకి 4,సంక్షేమ శాఖకి సంబంధించి 3,మిగిలినా 15 దరఖాస్తులు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి వి వి అప్పారావు, డిఇఓ అశోక్, డి పి ఓ యాదగిరి,సిపిఓ కిషన్,డి డబ్ల్యూ ఓ నరసింహారావు, డి సి ఓ పద్మ వెల్ఫేర్ డీఎవో శ్రీధర్ రెడ్డి సంక్షేమ అధికారులు శంకర్ శ్రీనివాస్ నాయక్ జగదీశ్వర్ రెడ్డి, గఅధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సాగునీటి గేడ్డవాగులను కప్పేస్తున్న రియల్ వ్యాపారి

వీలుపర్తి రెవెన్యూలో కనుమరుగవుతున్న గేడ్డవాగులు.

పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు





**వేపాడ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** (ప్రస్తుతం వ్యవస్థలో రియల్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుండడంతో రియల్ వ్యాపారుల ఆగడాలకు అడ్డే లేకుండా పోతుందని చెప్పక తప్పదు.రియల్ వ్యాపారులు వేసే కాసులు ఎరకు అలవాటు పడ్డ అధికారులు కాసులకు కక్కుర్తి పడి రియల్ వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు తలోగ్గిన అధికారులు ఎవడు ఏది ఆక్రమించుకుంటే మనకేముంది ప్రభుత్వ గేడ్డ వాగులు ప్రభుత్వ భూములే కదా అని నిమ్మకుండిపోవడంతో రియల్ వ్యాపారుల ఆగడాలకు హద్దె లేకుండా పోతుంది.) మండలంలోని వీలుపర్తి రెవిన్యూలో బొర్రవలన సమీపంలో సర్వే నంబర్ 7,8,10,11,12,లకు ఆనుకొని ఉన్న మారిక రిజర్వు ఫారెస్ట్ గెడ్డవాగు సర్వే నంబర్ 9ను ఓ రియల్ వ్యాపారి ఆక్రమించి తనదైన శైలిలో సాగునీటి గెడ్డ వాగును కప్పేస్తున్నాడు.ఈ విషయమై రెవెన్యూ అధికారులు తెలిసి తెలిసి నట్లు వ్యవహరించడం ఒక ఎత్తైతే సంబంధిత గెడ్డ వాగులను సాగునీటి వనరులను కాపాడాల్సిన ఇరిగేషన్ శాఖ సిబ్బంది ఏనాడూ కన్నేత్తి చూడకపోవడం దారుణమని వ్యవసాయ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే అ రియల్ వ్యాపారి తన భూమికి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 6 ప్రభుత్వ డి-పారం భూమి సుమారు 4 ఎకరాలకు పైగా రియల్ వ్యాపారి స్వాధీనంలో ఉన్నట్టు తెలుస్తుంది.ఈ విషయమై గ్రామానికి చెందిన రైతులు పలుమార్లు మండల తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులపై స్పందించకపోవడం వలన రైతులు కూడా ఎవరికి చెప్పిన ఏం చేస్తారు అన్న సందిగ్ధలో పడినట్లు పలువురు రైతులు అంటున్నారు.కాగా ఇదే అదునుగా అనుకున్న రియల్ వ్యాపారి తన ఇష్టం వచ్చినట్టు ఆ భూమికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ గేడ్డ వాగులను కప్పేయడం దారుణమని అంటున్నారు. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించుకుంటే, ఈ విషయమై జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే (గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకి వెళ్లే ఫిర్యాదు చేస్తామని వీలుపర్తి ఆయకట్టు రైతులు చెబుతున్నారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ఈ వారం అన్న క్యాంటీన్ దాతలు జగ్గంపేట నియోజకవర్గంలో మహిళా శక్తి కమిటీ

**కాకినాడ జిల్లాజగ్గంపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట నియోజకవర్గం మహిళా శక్తి కమిటీ సభ్యులు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ముందుగా మహిళా శక్తి సభ్యులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు జగ్గంపేట నియోజకవర్గం మహిళా శక్తి కమిటీ సభ్యులు అందరూ కలిసి అన్నా క్యాంటీన్ అన్నదానం నిర్వహించామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, ఎల్లాటి అమ్మాజీ, పాఠం శెట్టి వెంకటలక్ష్మి, గెద్దాడ సత్య వేణి, రాపాక లక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, చెక్కా మరియా, సుజాత, కడారి లక్ష్మి, తిప్పన సత్యవతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ శ్రామికుల వేతనాలు పడక, తీవ్ర ఇబ్బందులు



**గొలుగొండ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):**అనకాపల్లి జిల్లా గొలుగొండ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూ%) కింద పనిచేస్తున్న శ్రామికులు గత పది వారాలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ఆలస్యం కారణంగా వారి కుటుంబాలు రోజువారీ అవసరాలను తీర్చలేక సంక్షోభంలో కూరుకుపోయాయి. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను తగ్గించి, ఆర్థిక భద్రతను అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టబడినప్పటికీ, వేతనాల చెల్లింపులలో జాప్యం శ్రామికుల జీవనోపాధిని దెబ్బతీస్తోంది. పనిచేసిన రోజులకు వేతనాలు సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, గత పది వారాలుగా బకాయిలు చెల్లించకపోవడంతో శ్రామికులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. కిరాణా సామాగ్రి, వైద్య ఖర్చులు, పిల్లల విద్య ఖర్చులు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చలేక శ్రామిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. కొందరు శ్రామికులు స్థానిక సాహుకారుల వద్ద అప్పులు తీసుకోవడం లేదా ఇతర తాత్కాలిక ఉపాధి మార్గాలను వెతుక్కోవడం వంటి పరిస్థితులకు దిగజారుతున్నారు. స్థానిక శ్రామికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ, "మేము కష్టపడి పనిచేస్తున్నాం, కానీ వేతనాలు సకాలంలో రాకపోతే మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలి?" అని ప్రశ్నిస్తున్నారు. వేతనాల చెల్లింపులలో జాప్యానికి కారణాలపై అధికారుల నుండి స్పష్టమైన సమాధానం లేకపోవడం వారి ఆందోళనను మరింత పెంచుతోంది. కొందరు శ్రామికులు ఈ విషయంపై స్థానిక అధికారులను సంప్రదించినప్పటికీ, "నిధులు విడుదల కాగానే చెల్లిస్తాం" అనే హామీలు మాత్రమే అందుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలని శ్రామికులు స్థానిక ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. వేతన బకాయిలను వెంటనే విడుదల చేసి, శ్రామికుల ఆర్థిక ఇబ్బందులను తీర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో, భవిష్యత్తులో ఇలాంటి ఆలస్యాలు జరగకుండా చూడాలని, వేతన చెల్లింపుల వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని కోరుతున్నారు.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని బకాయిలను విడుదల చేయాలని, శ్రామికుల ఆర్థిక స్థితిని స్థిరీకరించాలని స్థానిక సామాజిక కార్యకర్తలు కూడా కోరుతున్నారు. ఈ విషయంపై అధికారుల నుండి త్వరలోనే సానుకూల స్పందన వస్తుందని శ్రామికులు ఆశిస్తున్నారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాలబాటలో.



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్,ఆర్థిక శాఖ మంత్రివర్యులు

మల్లు భట్టి విక్రమార్క

ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి.

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

పొన్నం ప్రభాకర్



**సూర్యాపేట, జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం సూర్యాపేట బస్ డిపో నందు ఎలక్ట్రిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాలుష్యం నుండి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొన్ని వాతావరణంను కాపాడుకుంటూ ఆర్టీసీ సంస్థ ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటినుండి ఆర్టిసి లో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్ళటం శుభ పరిణామం అని తెలిపారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఎంతగానో కృషి చేసింది కానీ లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్టీసీ అనే ప్రభుత్వ సంస్థను కాపాడుకునేందుకు, ఆర్థికంగా నిలబెట్టేందుకు తగు చర్యలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పాత బస్సులను, డీజిల్ బస్సులను పక్కకి పెట్టి ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేసేందుకు సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరైనాయని వాటిలో ఈరోజు 45 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్ర రాజధాని, ఔటర్ రింగ్ రోడ్ లోపల, హైదరాబాద్ అనే మహానగరంలో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటుచేసి సామాన్యులకు రవాణా అవసరాలు తీరుస్తూ వాతావరణాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడపడుచులు అందరు ఆర్టీసీ బస్సుల ద్వారా రాష్ట్రము లొ ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని ఇప్పటివరకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని వాటి ద్వారా తెలంగాణ ఆడపడుచులు 6088 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ఆ డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి నేరుగా జమ చేయడం జరిగిందని దానితో నేడు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకొని పూర్తి సామర్థ్యంతో రాష్ట్రమంతా బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కాపాడేందుకు మారుతున్న మార్పులను అప్డేట్ చేసుకుంటూ భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చుట్టూ సూర్యాపేట నడుమ నల్గొండ అంటూ తెలంగాణ సాయుధ పోరాటం గుర్తు చేసుకుంటూ ప్రజాప్రభుత్వం లో మారుతున్నా కాలానికి అనుగుణంగా, కార్మికుల సంక్షేమం కోరుకుంటూ నేడు సూర్యాపేట డిపో నుండి హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, కోదాడ లాంటి ప్రాంతాలకి వాతావరణంను కాపాడుకుంటూ 79 ఎలక్ట్రికల్ బస్ లు మంజూరు చేయటం జరిగిందని వాటిలో నేడు 45 ఎలక్ట్రికల్ బస్ లు ప్రారంభం చేయటం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ లో ఎలక్ట్రికల్ బస్ లు నడుస్తున్నాయని త్వరలో నల్గొండ లో కూడా ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేసి బస్ లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు అమ్మగారి ఇంటికి, పుణ్య క్షేత్రాలకి ఉచితంగా ఆర్టీసీ ద్వారా ప్రయాణిస్తున్నారని అన్నారు. ఇందుకు గాను ప్రతి నెల 300 నుంచి 350 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇస్తున్నారని తెలిపారు.ఈ ఆర్థిక సహాయం ద్వారా కార్మికుల సంక్షేమం, భవిష్య నిది, నూతన బస్సులు, కారుణ్య నియామకాలు ఇస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలు ఒక్క నూతన బస్సు గాని,కొత్త ఉద్యోగం గానీ ఇవ్వకుండా ఆర్టీసీని నష్టాల ఊబిలో కురుకొనిపోయేలా చేశారని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేలాది కొత్త బస్సులు, ఉద్యోగాలు నియమించటం జరిగిందని అన్నారు.ఆర్టీసీని పరిరక్షించుకుంటూ గ్రామాలకు రవాణా వ్యవస్థ చేరుకునేలా భవిష్యత్తులో కొత్త బస్సులు కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తండ్రి ఈ సందర్భంగా తెలిపారు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యం నుండి వాతావరణాన్ని కాపాడుకునేందుకు కాలుష్య రహిత ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేస్తుందని,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సేవలు అందించి ఆర్థికంగా ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ,ఎమ్మెల్యే లు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎక్సక్యూటివ్ డైరెక్టర్లు ఉపేష ఖాన్,వెంకన్న, జేబీఎం సంస్థ ప్రతినిధి ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్



**సూర్యాపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఐసిసి అధ్యక్షులు ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో పాటు మంత్రివర్గ సభ్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సామాన్య కార్యకర్తలు, నాయకులకు కుల, మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ఉన్నతమైన పదవులను కట్టబెట్టిందని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ పాటించిన సామాజిక న్యాయం దేశ రాజకీయాలకు ఆదర్శంగా ఉందన్నారు.

## ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని రైతులు

వినోగిచ్చుకోవాలని రైతులకు పిలుపు






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల్ జాగీ ర్యాల గ్రామంలోని.రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. భూభారతి వివరాలు డిప్యూటీ తాసిల్దార్ రైతులకు వివరించారు ఈ అవకాశాన్ని రైతులు మీ గ్రామానికి వచ్చినప్పుడు భూ సమస్య ఉంటే దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం ప్రతి గ్రామంలో భూభారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని రైతులకు తెలియజేశారు రైతుల భూమిసమస్యల గురించి దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్.ఏపీ డీటీ అశ్విని బాబు.ఏ ఆర్ ఐ స్వాతి. జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్.శివ.సిబ్బందితోపాటు గ్రామ కమిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఇందులోని సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడుపసుల రాజమల్లు. గడాల రవి. బండి పరువయ్య.బొంగు సుదర్శన్ గౌడ్. రత్నం గాండ్ల గంగాధర్.చింతకుంట రామచందర్.కటికే మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడురత్నం మహమ్మద్.చిన్నోల్ల చిన్న రాజన్న. పెద్దల సురేష్. గ్రామ ప్రజలు రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు"

## బీసీ వర్గ వాకాటి శ్రీహరికి మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు ముఖ్యమంత్రికి అభినందనలు.. బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** బీసీ వర్గానికి చెందిన వాకాటి శ్రీహరి ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు స్థానిక సంస్థల సర్పంచి నుండి హైదరాబాద్ మేయర్ వరకు ఎన్నికలు జరిపించాలని వారు డిమాండ్ చేశారు, కల్పించినందుకు, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అభినందించారు, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడి ఒకటిన్నర సంవత్సరాలు గడిచిన స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం లేదని రామచందర్ యాదవ్ మాట్లాడుతూ జూలై నెలలో తప్పనిసరి లోకల్ బాడీ ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కార్యవర్గ సమావేశంలో ఎన్నికల గురించి సామాజిక రాజకీయ ఆర్థిక న్యాయం కొరకు నిర్ణయం మేరకు పోరాటం చేయవలసి వస్తుందని డిమాండ్ చేశారు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సాయంతో ఇందిరాపార్క్ వద్ద పదివేల మందితో ధర్నా నిర్వహిస్తామని బేరి రామ్ చందర్ యాదవ్ వ్యాఖ్యానించారు, ఈ కార్యక్రమంలో బిసి నేతలు. మహిళా కాంగ్రెస్ నాయకులు క్షత్రియ రాజులు లలిత, నల్లగండ్ల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## సింగరేణి ఏరియా అస్పత్రిలో మందుల కొరత





**బెల్లంపల్లి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో లోని సింగరేణి ఏరియా హాస్పత్రి లో గత రెండు నెలల నుండి మందుల కొరత ఉందని తెలుసుకొని బెల్లంపల్లి ఏరియా హాస్పత్రి సూపరిండెంట్ మధు కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేసిన ఏఐటియుసి నాయకులు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...సింగరేణి సంస్థలో పని చేస్తున్నటువంటి కార్మికులకు బిపి,షుగర్,మాత్రలు ఇతర ఇంజక్షన్లు అందుబాటులో లేకపోవడం వల్ల కార్మికులకు ఇబ్బంది కలుగుతుందని ఇలా ఉండడంవల్ల సంస్థ ఉత్పత్తిని కోల్పోయే అవకాశం ఉందని వారు తెలిపారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం బెల్లంపల్లి డివిజన్ లో గల కార్మికులకు మందులను అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు,కార్యకర్తలు సింగరేణి ఘని కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## గ్రామస్థాయిలో దోమల నివారణ చర్యలు కొరకు జాగ్రత్తలు తీసుకోవాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్.






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** గ్రామస్థాయిలో సీజనల్ వ్యాధులు సమీపిస్తున్నందున దోమల నియంత్రణ కోసం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. జాతీయ కేటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమము క్రింద కామారెడ్డి కలెక్టరేట్ లో టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత జిల్లా అధికారులతో సోమవారం జరిగింది - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగింది... ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ ఆఫీసర్, జిల్లా విద్యాధికారి, జిల్లా సంక్షేమ అధికారి , మిషన్ భగీరథ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి ఈ సమావేశానికి హాజరైనారు...

**కలెక్టర్ గారు మాట్లాడుతూ**

జిల్లా పంచాయతీ అధికారి ని గ్రామ స్థాయిలో దోమల నివారణ చర్యల కొరకు పాటించవలసిన జాగ్రత్తల గురించి డి.పి.ఓ.గారి ద్వారా ఎం.డి.ఓ.లు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయమని సూచించారు. పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భముగా ప్రతి గ్రామంలో పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లలో పరిసరాల పరిశుభ్రత ఉండేలాగా తగు చర్యలు చేపట్టాలని డి.పి.ఓ., డి.ఈ.ఓ., డి.డబ్ల్యు. ఓ. లకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు , డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ.లు , వైద్య శాఖ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు...

# తెలంగాణ కొత్త మంత్రులకు శాఖలు.. పాత మంత్రుల శాఖల్లో మార్పులు



**రంగారెడ్డి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ పూర్తయింది. మంత్రులుగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం శాఖల కేటాయింపుపై తీవ్ర చర్చ జరుగుతోంది. కొత్త మంత్రులకు శాఖలు కేటాయించాల్సి ఉంది. ఈ విషయమై ఏఐసీసీ అధిష్ఠానంతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరికాసేపట్లో ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్‌వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.అయితే పాత మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆర్థిక శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రుల మార్పుపై సీఎం ఏఐసీసీ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆర్థిక శాఖను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖను ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. భట్టి ఆర్థిక శాఖతో పాటు విద్యుత్, ఉత్తమ్ సివిల్ సప్లయ్ శాఖతో పాటు భారీ నీటి పారుదల శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ఈ శాఖల మార్పులతో పాటుగా.. సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉన్నహోం, మున్సిపల్, విద్యా శాఖ, ఇతర కీలక శాఖల కేటాయింపులపైనా ఢిల్లీలో చర్చించే అవకాశముంది.

**పార్టీ వర్గాల సమాచారం ప్రకారం..**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోం శాఖ ఇచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. అలాగే శ్రీధర్‌బాబుకు ఐటీతో పాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇతర కీలక శాఖలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో ఐటీ శాఖ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం హోం, మున్సిపల్ సీఎం వద్దే ఉన్నాయి. కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన వారికి కూడా ప్రాధాన్యతతో కూడిన శాఖలు దక్కే అవకాశం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన తర్వాత శాఖల కేటాయింపుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కేబినెట్ మంత్రుల మార్పులు ప్రభుత్వ పనితీరుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి మరి.

# శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి వినతి పత్రం.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్.

**హైదరాబాద్ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రతినిధి కేబీ రాజు, శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి దృష్టికి తీసుకువస్తానని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీకి జిహెచ్ఎంసి అభివృద్ధి పై స్పష్టమైన అవగాహన ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి పై పక్కా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తిచేసే విధంగా కృషి చేస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు, సోమవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు. మాదాపూర్. ఆఫీస్ పెట్. కొండాపూర్. డివిజన్ పరిధిలోని స్మశాన వాటిక అభివృద్ధి పనులు మంజీరా పైప్ లైన్ రోడ్డు నల్లగండ్ల చెరువు అభివృద్ధి నాలా పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు. పొన్నం ప్రభాకర్. సంయుక్త ఆధ్వర్యంలో నగర మేయర్ గద్వాల జయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ హైదరాబాద్ నల్లదిక్కుల చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు, నిత్యం రద్దీగా ఉండే మంజీరా రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలు చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాల కార్పొరేటర్లు. అధికారులు పాల్గొన్నారు



# స్వరాజ్యం ఎక్కడుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి బినోయ్ విశ్వం.

ఘనంగా కమ్యూనిస్టు అగ్ర నాయకులూ చంద్ర రాజేశ్వర్ రావు జయంతి...










**రంగారెడ్డి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య పోరాటకాలంలో గాంధీజీ నినదించిన 'స్వరాజ్యం' అంటే ప్రజలందరికీ కూడు, గూడు, నీడ అని, 75 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం స్వరాజ్యం ఎక్కడుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, వారికి ఒరిగిందేమీ లేదని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి బినోయ్ విశ్వమన్నారు. ప్రధాని మోదీ నినదిస్తున్న 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' పూర్తిగా అబద్ధమని, పేదలు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు ఎవరితోనూ ప్రధాని గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ లేరని, వారు బడా పెట్టుబడిదారులతో, కార్పొరేట్ సంస్థలు, వ్యక్తులతో అంటకాగుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్యలు, చోటుచేసుకుంటున్న పరిణామాలపై వామపక్షాలు సైద్ధాంతిక ఆలోచన, శిక్షణ, కార్యాచరణతో మరింత క్రియాశీలకంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. సిపిఐ అగ్ర నాయకులు చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి కార్యక్రమం హైదరాబాద్, కొండాపూర్ సిఆర్ ఫౌండేషన్ లో సోమవారం జరిగింది. సి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిధిగా బినయ్ విశ్వం తోపాటు ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ డి.నరసింహా రెడ్డి, సి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు జల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట రెడ్డి, కార్యదర్శులు చెన్నమనేని వెంకటేశ్వర రావు, పి.జె.చంద్రశేఖర రావు, సి ఆర్ పోలిక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కె.రజని, నీలం రాజశేఖర రెడ్డి పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ టి.సురేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ నాయకులు డాక్టర్ బి.వి.విజయలక్ష్మి, పి.ప్రేమ్ పావని, ఫౌండేషన్ కోశాధికారి వి. చెన్నకేశవ రావు తదితరులు పాల్గొన్నారు. బినోయ్ విశ్వం ప్రసంగిస్తూ దేశంలో ప్రస్తుత పరిస్థితులు, రానున్న జాతీయ, అంతర్జాతీయ మార్పులు, కూర్పులను వామపక్షాలు నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలిచిన తర్వాత పరిణామాలను పరిశీలిస్తున్నామన్నారు. మార్కెటింగ్ ఎకనామీ పేరుతో 'ట్రికిల్ డౌన్'ను సొంతంగా సృష్టించి దేశ ఆదాయం కొద్ది కొద్దిగా కిందకు అందుతుందని, ధనికులు, భూస్వాములు, కాంట్రాక్టర్లు మధ్య తరగతి ఉద్యోగులందరికీ సంపద పంపిణీ జరిగి అందరూ సంతోషంగా ఉంటారని చెబుతున్నారని, కానీ ఆచరణలో అత్యంత సంపన్న వర్గాలు కార్పొరేట్లు, ధనికులకు లాభాలు వస్తున్నాయని, పేదలకు ఏదీ దొరకడం లేదన్నారు. దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక సవాళ్లు ఉన్నాయని, ఫాసిజం ఎత్తుగడలో భాగంగా మతోన్మాదం పేరుతో ప్రజలను చీల్చి రెండు వర్గాలనూ దోచుకునే ఎత్తుగడ కొనసాగుతోందని విమర్శించారు. రాజ్యాగాన్ని అపహాస్యం చేస్తున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థను, లౌకిక విధానాలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనిషికి, మానత్వానికి, సమానత్వానికి, ప్రజాస్వామ్యానికి విలువను ఇచ్చే వామపక్షాలు ఒక వైపు ఉంటే, మరోవైపు ప్రజాస్వామ్యాన్ని , మతాన్ని దు ర్వినియోగం చేసి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు ఫాసిస్టు శక్తులు ఉన్నాయని, ఈ రెండింటికి మధ్య సామరస్యం, ఏకీభావం కుదరడం అసాధ్యమని గుర్తుంచుకోవాలని చెప్పారు. 1980 సంవత్సరంలో మొట్టమొదటిసారి, సిపిఐ, సిపిఐ(ఎం) రెండు పార్టీలు కలిసి కేరళలో ఉమ్మడిగా పోరాటానికి సిద్ధపడ్డాయని, సిఆర్, నంబూద్రిపాద్ చేసే ఉపన్యాసాలు వినేందుకు కేరళ రాష్ట్ర ప్రజలు తండోపతండాలుగా వచ్చారని ఆయన గుర్తుచేశారు.?? కమ్యూనిస్టుల ఐక్యత, భవిష్యత్ వారు నూతన దిశను, దశను సూచించారన్నారు. 1969 నుంచి 1979 వరకు కాంగ్రెస్ పార్టీతో సిపిఐ కలిసి పనిచేసిందని, ఆ తర్వాత 1979లో వామపక్షాల ఐక్యతను దృష్టిలో పెట్టుకుని సిపిఐ, సిపిఐ(ఎం) కలిసి దేశ, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయాలనే సకల్పంతో చంద్ర రాజేశ్వర్ స్ఫూర్తితో ముందుకెళ్లామని ఆయన వివరించారు. చంద్ర రాజేశ్వర్ ప్రసంగాలు, సైద్ధాంతిక కృషి నేటి తరం కమ్యూనిస్టులకు ఎంతో ఉపయోగపడుతాయని, సిద్ధాంతాన్ని పునర్ నిర్వచించుకోవడం ద్వారా దీనిని నమ్మి, అర్థం చేసుకుని ప్రజల వద్దకు తీసకెళ్లి, ప్రజలతో కార్యాచరణకు పూనుకోవాలని, వామపక్షాలన్ని కలిసి ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ బృహోత్తర కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చంద్ర రాజేశ్వరరావు ఉపన్యాసాలు, ఆదర్శాలు, ఆశయాలు మార్గదర్శకాలుగా దోహదపడతాయన్నారు. ప్రతి దేశంలో అందరిపై సుంకాల పేరుతో ట్రంప్ చేస్తున్న దాడిని ప్రపంచం తిరస్కరిస్తుందని, ఆ విధానాన్ని తిరస్కరించనిది కేవలం భారతదేశం మాత్రమేనని, తద్వారా భారతదేశ గౌరవాన్ని ప్రదాని మోదీ అమెరికాకు తాకట్టు పెట్టారని, 56 ఇంచుల ఛాతిని చూపే ప్రధాని మోదీ అనుసరించిన ఈ వైఖరి పట్ల దేశ ప్రజలు తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. అమెరికాలో ఉండే మతోన్మాద శక్తులు, రిపబ్లికన్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి రాయజకీయ నాయకునిగా ఎదగడం ద్వారా రాజకీయాలు, కార్పొరేట్ శక్తులు రాజ్యమేలుతున్నాయి. ప్రపంచ రాజకీయాలు ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తున్నాయని అన్నారు. వలసలు, అక్రమ కార్మికుల పేరుతో అమెరికా ఎంటున్న భారతీయులను నేరస్తుల మాదిరిగా మిలిటరీ విమానాల్లో కుక్కి, కాళ్లకు బేడీలు వేసి 48 గంటలు ప్రయాణం చేయించి ఇక్కడ వదిలిపెట్టినా 56 ఇంచుల చాతి కలిగిన ప్రధాని మోదీ ఒక బానిస మాదిరిగా నోరు విప్పకపోవడం అన్యాయమన్నారు. ఆర్థికవేత్త ప్రొఫెసర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పేదరికం తగ్గిందని ప్రపంచబ్యాంకులు పేర్కొనడం సరైంది కాదని, ప్రజల కొనుగోలు శక్తి ఆధారంగా పేదరికాన్ని అంచనా వేయడం తగదన్నారు.దేశంలో ఇంకా ప్రజలు నిరుద్యోగం, విద్య, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఒక ప్రపంచ బ్యాంకు పేర్కొన్నట్లు దేశంలో పేదరికం తగ్గితే ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఎందుకు లభించడంలేదని ప్రశ్నించారు. భారతదేశం జిడిపి వృద్ధిలో జపాన్ దాటిపోయామని చెబుతున్న ప్రధాని తలసరి ఆదాయంలో ప్రపంచంలో భారత్ 136 వ స్థానంలో ఎందుకు ఉందని ఆయన నిలదీశారు. దేశంలో నిరుద్యోగం ఇంకా 6 శాతం నిరుద్యోగం ఉందని, అందులోనూ నిరుగ్యో యువత అధికంగా ఉందన్నారు. ట్రికిల్ డౌన్' సూత్రం ప్రకారం దేశ ఉత్పత్తి, ఆదాయంలో సమాజంలోని కిందిస్థాయి వర్గాలకు రావాల్సిన వాటా రావడంలేదని, పైగా క్రమంగా పైస్థాయి వర్గాలకు లబ్ధి పెరుగుతున్నదని, కింది స్థాయి వారికి లబ్ధి తగ్గుతున్నదని, ఇది దేశ సంక్షేమానికి, పురోగతికి మంచిదికాదన్నారు. దేశంలో పది శాతం ఉన్న సంపన్న వర్గాలకు ఒక రూపాయి ఆదాయంలో 64 పైసలు చేరుతుండడం, 90 శాతం ఉన్న ప్రజలకు 36 పైసలు చేరుతుండడం ఇందుకు నిదర్శనమన్నారు. తొలుత సిఆర్ ఫౌండేసన్ ప్రాంగణంలో ఉన్న సిఆర్, తెలంగాణ సాయుధపోరాట యోధులు రావి నారాయణ రెడ్డి విగ్రహాలకు బినోయ్ విశ్వం పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

## గొట్టిముక్కులలో నాలుగవ రోజు బడిబాట కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామంలో బడిబాట కార్యక్రమం సోమవారంతో నాలుగవ రోజుకు చేరుతుంది. గ్రామంలో విద్యార్థుల వివరాలు తెలుసుకొని యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల వివరాలు నమోదు చేసుకొని విద్యార్థుల సంఖ్య ను పెంచుతున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల పిల్లలను బడిలో చేర్పించి, పడి బయట పిల్లల సైతం బడిలో చేర్పించుకొని ఉత్తమ విద్యను అందించి ప్రయోజకులను చేయాలనే నిబంధనల మేరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, శ్రీనివాసుల శర్మ లు పాల్గొన్నారు.

## బదిలీ అయిన హొంగార్డులకు సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ఎస్పీ ఉత్తర్వులపై, గత కొన్ని సంవత్సరాల నుండి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో సమర్థవంతముగా విధులు నిర్వర్తించిన ఏడుగురు హోమ్ గార్డ్ లకు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానించి, వారికి కొత్త పోస్టింగ్ లలో రిపోర్ట్ చేయాల్సిందిగా వీడ్కోలు పలకడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ఫర్ అయిన హెచ్ జి ఓ ఎస్ మురళి, బాలరాజు, రాజిరెడ్డి, బషీర్, ప్రభాకర్, అక్తర్, మైసయ్య లు మరియు పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.వారు పోలీస్ స్టేషన్ కి అందించిన సేవలను, ప్రజలకు దగ్గరైన విధానాన్ని, వృత్తి పట్ల అంకితభావంతో చేసిన పనులను కొనియాడారు.

## ఆక్స్ ఫర్డ్ కు సైనింగ్ స్టార్ పురస్కారాలు

మంత్రి చేతులు మీదుగా అందజేత





**శంఖవరం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి ఆక్స్ ఫర్డ్ విద్యార్థులకు కాకినాడలో టీటీడీ కళ్యాణ మండపంలో ప్రభుత్వం నిర్వహించిన సైనింగ్ స్టార్ పురస్కార అవార్డులను మంత్రి నారాయణ చేతుల మీదుగా మండలంలో 586 మార్కులతో సెకండ్ ర్యాంక్ సాధించిన మంచెం సత్య శ్రీ పద్మాదేవి, 583మార్కులు తో మూడో ర్యాంకు సాధించిన సారిపల్లి కావేరి 20000 రూపాయలు చెక్కు, మెడల్, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో సైనిక్ స్టార్ అవార్డులు ఎంపికైన విద్యార్థులు విద్యలో మరింత రాణించాలన్నారు. ఆక్స్ ఫర్డ్ స్కూల్ యాజమాన్యం తరపున విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

అఖండ భూమి

మంగళవారం 10 - 06 - 2025

## శ్రీశైల నియోజకవర్గం మహానంది పుణ్యక్షేత్రాన్ని

# అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



( మహానంది) శ్రీశైలం జూన్ 09 (అఖండ భూమి న్యూస్): మహానంది పుణ్యక్షేత్రంలో రూ.17.50 కోట్ల నిధులతో నిర్మించిన పలు వసతి, డార్మెంటరీ మరియు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూకు వార్లతో తో భక్తుల వసతుల కొరకు డార్మెంటరీ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన,శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి,,,

# ప్రజా వేదిక ద్వారా త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం కృషి ..ఎస్పీ శ్రీనివాసరావు

### ప్రజా వేదిక కార్యక్రమంలో నేడు 50 మంది నుంచి అర్జీలు స్వీకరించిన ఎస్పీ




**నరసరావుపేట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ,ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 51 ఫిర్యాదులు అందాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.ఫిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి.నరసరావుపేట రామిరెడ్డి పేటకు చెందినటువంటి ప్రభావతి అను ఆమెకు పాశం మాధవ రెడ్డి అని అతను సుమారు 12 సంవత్సరాల నుంచి పరిచయం ఉన్నట్లు అయితే ఫిర్యాది తన కుటుంబ అవసరాల నిమిత్తం 2023 జూన్ నెలలో లక్ష రూపాయలు మూడు రూపాయలు వడ్డీ చొప్పున అప్పుగా తీసుకున్నట్లు, ఆ సమయంలో మాధవరెడ్డి తన దగ్గర డబ్బులు లేవని రామిరెడ్డి పేటకు చెందిన సీతారామమ్మ అను ఆవిడ దగ్గర తీసుకొని ఇస్తున్నట్లు చెప్పినట్లు, ఆ అప్పు తీసుకొనే సమయంలో ఫిర్యాది తన కుమారుని ఖాళీ బ్యాంక్ చెక్కు మరియు ప్రామిసరీ నోటు మీద సంతకాలు చేసి ఇచ్చినట్లు, 2024వ సంవత్సరంలో అప్పు తీసుకున్న నగదు మరియు వడ్డీ చెల్లించినట్లు, అప్పు చెల్లించినప్పటికీని సంవత్సర కాలం నుండి ఫిర్యాదు కుమారుని ఖాళీ చెక్కు మరియు ప్రామిసరీ నోటు ఇవ్వకుండా మాధవ రెడ్డి వేధిస్తున్నాడని, అంతేగాక సీతారావమ్మ మహిళ చేత ఫోన్లు చేయిస్తూ నాలుగు లక్షల పైనే డబ్బులు వసూలు చేయిస్తానని భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నందుకు గాను వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాది అర్జీ ఇవ్వడం జరిగింది.నరసరావుపేట మండలం పమిడిమర్రు గ్రామానికి చెందినటువంటి దాసరి కృష్ణయ్య కు 3 ఎకరాల 81 సెంట్ల భూమి ఉన్నట్లు, ఆ పొలమునకు తూర్పు పక్క గల దాసరి సాంబయ్య, దాసరి రామయ్య మరియు లక్ష్మయ్య, నాగేశ్వరరావు అను వార్లు పొలంలోని హద్దురాళ్లు పీకి వేసి గొడవ పెట్టుకుంటున్నట్లు, అంతేకాక వారి ఆడవాళ్లను ఫిర్యాది ఎక్కడ కనబడితే అక్కడ తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు గాను న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.? రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామానికి చెందినటువంటి పోతంశెట్టి మంగమ్మ అను ఆమెకు ఒక ఆడపిల్ల,ఇద్దరు మగ సంతానం. వారి పెద్ద కుమారుడు సుమారు ఐదు సంవత్సరాల క్రితం చనిపోగా, చిన్న కుమారుడైన పోతంశెట్టి ఏడుకొండలు కు వివాహం జరిపించి తన వాటా కు రావలసిన వాటా తనకు ఇచ్చినట్లు, అయితే ది.01.06.2025 వ తేదీ ఫిర్యాది మరియు ఆమె భర్త ఇంట్లో ఉండగా ఫిర్యాదు చిన్న కుమారుడు మద్యం సేవించి వచ్చి ఫిర్యాది బ్రతకడానికి ఉంచుకున్న 1.30 సెంట్ల భూమిని మరియు ఇంటి స్థలాన్ని వ్రాయమని ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టి కర్రతో కొట్టినట్లు, రక్త గాయం అయిన ఫిర్యాది సత్తెనపల్లి హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చేయించుకుని ఇంటికి వెళ్ళగా ఫిర్యాది చిన్న కుమారుడు ఇంటి తలుపులు పగల కొట్టి ఇంటిలోని డబ్బులు మరియు బంగారం ఇంటి తాలుకా మరియు పొలం తాలూకా డాక్యుమెంట్లను తీసుకు వెళ్లినందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.? సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన జంగా బ్రహ్మానందరెడ్డి అను అతను వారి దగ్గర బంధువైనటువంటి శనగల శ్రీకాంత్ రెడ్డి అను వారి వద్ద 4 ఎకరాల 50 సెంట్లు పంట పొలాన్ని ఎకరాకు 15 వేల రూపాయలు చొప్పున కౌలుకు తీసుకున్నట్లు, ది.28.04.2025 వ తేదీ సదరు శ్రీకాంత్ రెడ్డికి కౌలు డబ్బులు చెల్లిద్దామని తొందరపాటు లో అతనికి చెందినటువంటి ఫోన్ పే నెంబర్ గా ఫిర్యాదుకు తెలిసిన 7013823721 నెంబర్ కు ఫోన్ పే ద్వారా చెల్లించగా, ఆ విషయాన్ని శ్రీకాంత్ రెడ్డికి తెలియపరచగా గత రెండు సంవత్సరాలుగా ఆ నెంబరు నేను వాడటం లేదు అని మీరు వేరే వారికి నగదును జమ చేశారని చెప్పారు. అంతట ఫిర్యాదు బ్యాంకు వద్దకు వెళ్లి సదరు నెంబర్ యొక్క వివరాలు తెలుసుకోగా సదరు నెంబరు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి చెందిన బండ్లగూడ నందు గల కేసర్ గిరికి చెందినటువంటి షేక్. సలీముద్దీన్ వాడుతున్నట్లు తెలిసి జరిగిన పొరపాటున వివరించి డబ్బులు తిరిగి ఎకౌంటుకు పంపమని అడగగా అతను సరిగా సమాధానం ఇవ్వకుండా, ఆ నెంబర్ గల అకౌంటు ఎప్పుడో బ్లాక్ చేసానని, డబ్బులు చెల్లించను దిక్కున చోట చెప్పుకోండి అంటూ ఫోన్ పెట్టి వేసినందుకు ఇబ్బంది గాను ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.? రొంపిచర్ల మండలం ఇప్పర్ల రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కంకిపాటి రత్నకుమారి అను ఆమె భర్త ఈ మధ్యకాలంలో చనిపోయినట్లు, తన భర్త చనిపోయినప్పటి నుండి అత్తమామలు ఇంటి నుండి వెళ్లిపొమ్మని హింసిస్తున్నట్లు గతంలో పెట్రోల్ పోసి చంపబోయినట్లు అంతట పిల్లలతో అక్కడ నుండి తప్పించుకుని పారిపోయి ఫిర్యాదు వాళ్ళ అమ్మ ఇంటికి వెళ్లినట్లు, కావున వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.? ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.

## సున్నిపెంటలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా చిత్రపటానికి పాలాభిషేకం



**సున్నిపెంట జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు శ్రీశైల మండల అధ్యక్షులు చదువుల శ్రీను ఇతర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక సున్నిపెంట నందలి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ రోజుతో ప్రధానమంత్రిగా, 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం



చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మహనీయుడు ఈ దేశానికి చేసిన సేవ, సుపరిపాలన,సంక్షేమ పథకాలు,అభివృద్ధి, భారతదేశాన్ని మిగతా దేశాలు గౌరవిస్తున్న తీరు, అసాధ్యాలను సుసాధ్యాలు చేస్తున్న వైనం,వీటన్నిటి పట్ల ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పర్యావరణహితం కోసం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గెల్లి వెంకటేశ్వర్లు, %వీ%.రామకృష్ణ,జెడ్డా వెంకటేష్, సోమిశెట్టి మల్లికార్జున, గణేష్, మల్లికార్జున,వేముల శ్రీను, నల్లపోతుల మల్లికార్జున, ఏసుదాసు, బాబు,కుర్ర మల్లికార్జున,రాజాకుమార్, రఫీ,యమనూరి మల్లికార్జున, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# వదంతులు నమ్మవద్దు

### ఆ కుటుంబంతో మాకు ఏ సంబంధం లేదు
### నా ఆరోగ్యం నిలకడగానే ఉంది
### నాకు ఏమి జరిగినా మీరెవరు రావద్దు
### మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం



**శంఖవరం: జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** నాపై గత రెండు రోజుల నుండి వస్తున్న వదంతులను నమ్మవద్దని మాజీ మంత్రి వైసిపి పొలిటికల్ అఫైర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం అన్నారు. కిర్లంపూడి లో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నివాసం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ముద్రగడ మాట్లాడుతూ నా ఆరోగ్యం నిలకడగానే ఉందని గత కొన్ని రోజుల నుండి ఒక కుటుంబం వ్యక్తిగత కక్షలతో సోషల్ మీడియాలో నాకు లేనిపోని అనారోగ్యాలు ఉన్నాయని దుష్ప్రచారం చేయడంపై ముద్రగడ ఆగ్రహం వ్యక్తం చేశారు. నా కుమారుడు గిరిబాబు ఎదుగుదల చూసి ఓర్వలేక కొన్ని రోజుల నుండి విమర్శలు చేసి నా కుటుంబాన్ని నాశనం చేద్దామని కుట్ర పన్నుతాన్నారని మండిపడ్డారు. వాళ్ల రాజకీయ ఎదుగుదల కోసం నా కుటుంబంపై ఎదురుదాడి చేసి వారు ప్రచారం చేసుకోవడం దారుణమన్నారు. నా కుమారుడే కాదు రాజకీయాల్లోకి నా మనవరాలు, నా మనవడును కూడా రాజకీయాల్లో తీసుకు వస్తానన్నారు. నాకు వయసు రీత్యా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ నా కుమారుడు గిరిబాబు నిత్యం తోడుగా ఉంటూ ఎప్పటికప్పుడు ఆసుపత్రులకు తీసుకు వెళుతూ నాకు వైద్యం చేయించి అన్ని విధాల కాపాడుతున్నాడని మీడియా ముఖంగా తెలియజేస్తున్నాను ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడానికి ఆ కుటుంబం చేస్తున్న కుట్ర ను ప్రజలు కు తెలియజేయాలని మీడియా సమావేశం ఏర్పాటు చేశానన్నారు.

## శ్రీశైల దేవస్థానం వారు నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి విరాళం




**శ్రీశైలం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల సంరక్షణలో నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి విరాళం రూ. 1,00,516/-లను ఎన్. ఆర్. అనురాధదేవి, హైదరాబాద్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు, అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి. అని ఎం శ్రీనివాస రావు తెలియ జె శారు

## కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్" అవార్డులు అందుకు రెయిన్బో స్కూల్ విద్యార్థులు







**యర్రగొండపాలెం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** 2025లో నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అద్భుత ప్రతిభను చాటుతూ రాష్ట్ర స్థాయిలో కూడా తమ ప్రతిభను రుజువు చేసుకున్నారు యర్రగొండపాలెం రెయిన్ బో స్కూల్కు చెందిన విద్యార్థులు.ఆ పాఠశాలలో పదవ తరగతి చదివిన కె. విష్ణు వర్ధన్ రెడ్డి మరియు ఆర్. హిమశ్రీ బాయిలు ఉత్తమ మార్కులు సాధించి ప్రభుత్వ పరంగా ప్రకటించబడిన "షైనింగ్ స్టార్" అవార్డులకు ఎంపికయ్యారు.విద్యారంగంలో ప్రతిభను గుర్తిస్తూ, విద్యార్థులలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "షైనింగ్ స్టార్" అవార్డులుగా ప్రతిభా పురస్కారాలను ప్రకతించింది. ఇందులో భాగంగా ఎంపికైన ప్రతిభావంతులైన విష్ణు వర్ధన్ రెడ్డి, హిమశ్రీ బాయి లకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం ప్రత్యేకంగా సత్కారం నిర్వహించారు. ఈ అవార్డు ద్వారా విద్యార్థులకు పురస్కారంగా రూ 20వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, గుర్తింపు మెడల్ లభించింది. కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఈ విద్యార్థులు తమ విజయాన్ని తమ గురువులకు, తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.వీరి గౌరవాన్ని చూసి రెయిన్ బో స్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్వంగా భావిస్తూ, ఈ స్ఫూర్తిని అనుసరించి మరిన్ని విద్యార్థులు పైకి రావాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగ అభివృద్ధికి ఇది ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. అతి తక్కువ వయసులోనే అంతటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఈ విద్యార్థుల విజయం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.

## ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి



**యర్రగొండపాలెం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల అధికారులు గట్టి చర్యలు చేపడుతున్నారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును ఆధార్తో వెంటనే అనుసంధానం చేసుకోవాలని ఎన్నికల అధికారి ఎన్.వి. సత్యనారాయణ హెచ్చరించారు. ఆధార్ అనుసంధానం చేయనివారిని ఓటర్ల జాబితా నుండి తొలగించే ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పొలిటికల్ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. చనిపోయినవారి ఓట్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ బూత్లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అవసరమైతే కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పలువురు సమస్యలను ఎత్తిచూపారు. ముఖ్యంగా యర్రగొండపాలెం పంచాయతీలో డోర్ నెంబర్ల సమస్య తీవ్రంగా ఉందని, చాలా వార్డుల్లో డోర్ నెంబర్లు లేకపోవడం వల్ల కొత్త ఓటర్లకు ఓటు నమోదు ప్రక్రియలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు పేర్కొన్నారు. దీనిని వెంటనే పరిష్కరించాలని ఎన్నికల అధికారిని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ మంజునాథరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చైతన్య హైస్కూల్ విద్యార్థిని హాసినికి "ప్రతిభ అవార్డు" జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం




**యర్రగొండపాలెం జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య హైస్కూల్కు చెందిన విద్యార్థిని ఎన్ఎస్ వి హాసిని 2025 మార్చిలో నిర్వహించిన 10వ తరగతి ప్రభుత్వ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చింది. మొత్తం 600కు గాను 582 మార్కులు సాధించిన హాసిని జిల్లా స్థాయిలో మెరిసిన విద్యార్థినిగా గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా హాసినిని జిల్లా కలెక్టర్ తమీమ్ ఆన్సారియా సోమవారం ఒంగోలులో ప్రత్యేకంగా సత్కరించారు. హాసినికి "ప్రతిభ అవార్డు"తో పాటు రూ.20,000 నగదు బహుమతి, మెడల్ మరియు ప్రశంసాపత్రం అందజేశారు.హాసిని ప్రతిభను కొనియాడారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విద్యను అభ్యసించాలని శుభాకాంక్షలు తెలిపారు.హాసినికి ఈ గౌరవం లభించిన సందర్భంగా చైతన్య హైస్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయురాలు టి లక్ష్మి ,పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఆమెను హృదయపూర్వకంగా అభినందించారు. హాసిన సాధించిన ఈ విజయాన్ని పాఠశాల అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయురాలు టి లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేస్తూ, ఈ తరహా ప్రతిభావంతుల కోసం తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం మానవ వనరుల అభివృద్ధికి దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## మంత్రి, కలెక్టర్ చేతులు మీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న గురుకుల విద్యార్థి






**గొలుగొండ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి గారా జాన్ దుర్గా బాలాజీ షైనింగ్ స్టార్స్ అవార్డు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా . విద్యార్థికి ప్రశంసాపత్రం,మెడల్ తోపాటు 20,000/-వేలురూపాయల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారులు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ . విజయకృష్ణన్ , మంత్రి వర్యులు కొల్లు రవీందర్ , అనకాపల్లి ఎం.పి. సి.యం.రమేష్ ఎం.ఎల్ఏలు, ఇతర జిల్లా స్థాయి ఉన్నతాధికారుల సమక్షంలో వారి చేతులు మీదుగా బహుమతి గా అందచేశారు. జీవితంలో మరపురాని జ్ఞాపకంగా మిలిపోతుందని విద్యార్థి తల్లిదండ్రులు ఆనందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల కు ఎంతో ప్రోత్సాహకరంగాను, స్ఫూర్తిదాయకమైన ది గాను ఉందని ప్రిన్సిపాల్ యం.కోటేశ్వర రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ స్ఫూర్తితో రానున్న విద్యాసంవత్సరంలో ఇంకా మెరుగైన ఫలితాల కోసం, మరియు ఎక్కువ మంది విద్యార్థులు ఎంపిక కావటానికి కృషి చేస్తామని ప్రిన్సిపాల్ తన అభిప్రాయాన్ని తెలియ చేశారు. పాఠశాల తరపున అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనుమతుల్లేని లారీ రవాణాతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

అధికారులకు సామాజిక కార్యకర్త మేకల కృష్ణ ఫిర్యాదు..





**శంఖవరం, జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** అనుమతుల్లేని లారీ రవాణాతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని సామజిక కార్యకర్త మేకల కృష్ణ అన్నారు. సోమవారం ఉదయం గుమ్మరేగుల జంక్షన్ నుండి కత్తిపూడ జంక్షన్ వరకు నల్లరాయి, లాటిరైట్, గ్రావెల్, మట్టి లారీల రవాణా కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సామాజికజి కార్యకర్త మేకల కృష్ణ శంఖవరం తహశీల్దార్ తాతారావు కి మరియు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ప్రసాద్ కి ఫిర్యాదు చేశారు.ఈ లారీలకు సరైన అనుమతులు లేకుండా నిత్యం రవాణా జరుగుతున్నదని, వాటి వల్ల రహదారి తుడిచిపెట్టినట్లు మారిపోతోందని, నిర్భయంగా రాకపోకలు సాగించలేని స్థితి ఏర్పడిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదుతో పాటు సంబంధిత ఇతర శాఖల అధికారులకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా విజ్ఞప్తులు పంపినట్లు మేకల కృష్ణ తెలిపారు. ప్రజల భద్రత కోసం ఈ లారీ రవాణాను తక్షణమే నిలిపివేయాలని, ప్రభుత్వ, రవాణా, పోలీసు శాఖలు కలిసికట్టుగా పనిచేయాలని కోరుతున్నాం," అని మేకల కృష్ణ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.తహశీల్దార్ స్పందిస్తూ, అధికారుల సహకారంతో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు ఈ చర్యలను స్వాగతిస్తూ, తమ సమస్యలను ఎత్తిచూపిన మేకల కృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు దక్షిణ మధ్య రైల్వే వినియోగదారుల సలహామండలి సభ్యులు గోర్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**బెల్లంపల్లి జూన్ 09(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిపట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల అలాగే కళాశాలలో 2025-2026 గాను విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి మైనారిటి విద్యార్థినుల నుంచి అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నట్లు,ఆసక్తి గల విద్యార్థినులు కళాశాలకు వచ్చి అప్లై చేసుకోవచ్చని అప్లై చేయనుకోవడానికి చివరి గడువు ఈ నెల 12 చివరి తేదీ అని ప్రిన్సిపల్ యం.డి.నీలు ఒక ప్రకటనలో తెలిపారు...

## రైతులకు 90 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు తక్షణమే ఇవ్వాలి

సిపిఐ రైతు సంఘం డిమాండ్





**వెల్దుర్తి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు, కౌలు రైతులకు అన్ని రకాల పంటలకు నాణ్యమైన విత్తనాలు తక్షణమే ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు జిల్లా వెల్దుర్తి తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ సార్ గారికి శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో . ఈ సందర్భంగా సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ మాట్లాడుతూ ఖరీప్ సీజన్ ప్రారంభమైన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇప్పటి వరకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు వ్యవసాయ కార్యాలయం చుట్టు తిరుగుతున్న అధికారులు పట్టించు కోవడం లేదని, ఇచ్చిన అరకొర విత్తనాలు నాణ్యతగా లేవని ఆరోపించారు. రైతులకు మరియు కౌలు రైతులకు 90% సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని రైతు సంఘం ముందు నుంచే చెపుతున్న అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోక పోవడంతో నేడు రైతులకు నాణ్యమైన విత్తనాలు దొరకక అవస్థలు పడుతున్నారు అన్నారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మరియు బ్యాంకులో పంట రుణాలు ఇవ్వాలన్నారు. రైతులకు మరియు కౌలు రైతులకు బ్యాంకు లు పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని కోరారు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని ,అలాగే కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం %౩%2౦50% ప్రకారం పెంచాలన్నారు. రైతులందరికీ పంటల భీమా ను వర్తింపజేయాలని ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు శివ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు. చిన్న వ్యాపారస్తుల సంఘం కార్యదర్శి అనిల్ రైతు సంఘం పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి





యోగాంధ్ర నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి

పిజిఆర్ఎస్ కు 205 ధరఖాస్తులు

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**నంద్యాల ప్రతినిధి జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యలను నాణ్యతతో, వేగవంతంగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజా వినతులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించడం ద్వారా అర్జీదారుడు సంతృప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా పరిష్కరించిన అర్జీలను కూడా ఎప్పటికప్పుడు ఆడిట్ చేసేలా చూడాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న 1741 దరఖాస్తులను, రీ ఓపెన్ అయిన 59 దరఖాస్తులను వెంటనే నాణ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో వంద శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఇప్పటి వరకే యోగాంధ్రలో శిక్షణ ఇస్తున్న వారి యొక్క వేదిక, రిజిస్ట్రేషన్స్ పూర్తి కావాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పౌరుల నమోదు శాతం వంద శాతానికి చేరువలో ఉన్నాయని వంద శాతం పురోగతి సాధించేలా మండల, జిల్లా స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు.

### పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు

గోస్పాడు మండలం, జిల్లెల గ్రామానికి చెందిన సత్యవతి తనకు సర్వే నెం.779/1లో ఒక ఎకరా పొలం ఉందని రీసర్వే చేసిన సమయంలో కేవలం 0.69 సెంట్లుగా ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని మిగతా భూమిని కూడా రీసర్వే చేయించి ఆన్లైన్ లో నమోదు చేయించగలరని జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామానికి చెందిన డి.చెన్నకేవకి సర్వే నెం.117/1లో 8.52 ఎకరాల భూమి ఉందని, సదరు భూమిని కొంత మంది అక్రమంగా ఆక్రమించుకున్నారని తమ పొలాన్ని ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. రుద్రవరం మండలం బీరవోలు గ్రామానికి చెందిన వై.విష్ణువర్ధన్ రెడ్డికి సర్వే నెం.216లో 5 ఎకరాల 40 సెంట్ల భూమి ఉందని, సదరు భూమి కోర్టులో ఉండగానే ఇతరులు ఆన్లైన్ లో ఎక్కించుకున్నారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 205 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# సిఎం విజనరీతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం








రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖల మంత్రి టీజీ భరత్

కర్నూలు నియోజకవర్గ దార్శనికత కార్యాచరణ కార్యాలయం ప్రారంభం

**కర్నూలు కార్పొరేషన్ జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీతోనే రాష్ట్రం అన్ని విధాలా ప్రగతి పథంలో పయనిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ యూనిట్ దార్శనికత కార్యాచరణ కార్యాలయాన్ని మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజన్ అనగానే అందరికీ చంద్రబాబే గుర్తు వస్తారని, చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ ఏ2020' కు శ్రీకారం చుట్టారని, దాని ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ముందుచూపుతో పనిచేస్తేనే భావితరాలకు మంచి ఫలితాలు చూస్తారని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి విజన్-2047 కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి అభిప్రాయాలను తీసుకొని, వాటికీ విజన్ డాక్యుమెంటరీ రూపొందించి, వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దీంతో స్పష్టమైన దిశానిర్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేస్తారని, భవిష్యత్తులో వాటి ఫలితాలను చూస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి 5 మంది విద్యావంతులతో సాధికార బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీరు నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ అమలు కోసం పనిచేస్తారని, ఫలితంగా వీరి పనితీరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గతంలో విజయవంతమైన విజన్-2020 తరహా, మళ్ళీ ఇప్పుడు విజన్-2047 కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాంది పలికారని, అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం దశాబ్ద కాలం పూర్తి అవుతుందన్నారు. అప్పటికి రాష్ట్రం, ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో, సమగ్ర ఆలోచనలతో, దార్శనికతతో స్వర్ణాంధ్ర - 2047 అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర యూనిట్లుగా విభజించి, ప్రత్యేక సాధికార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. సాధికార బృందాలకు ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని వసతులతో శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ఉత్తమ పురస్కారాలు

విద్యార్థులను ప్రోత్సహించేందుకు షైనింగ్ స్టార్స్ అవార్డు

182 మంది టెన్త్ విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం

పట్టుదల, కృషితో ఉన్నత స్థానాలను అధిరోహించండి

రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్













**నంద్యాల జూన్ 09 (అఖండ భూమి న్యూస్):** టెన్త్, ఇంటర్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రకటించిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం చాబోలు రోడ్డులోని ఎవిఆర్ కళ్యాణ మండలంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల పురస్కారం-2025 కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రేమాంత్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి, జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ టెన్త్, ఇంటర్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ అవార్డు-2025 పేరిట సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి అవార్డు గ్రహీతకు పతకం, రూ.20 వేల నగదు బహుమతి, అప్రిసియేషన్ సర్టిఫికెట్తో సత్కరించాన్నారు. విద్యలో నాణ్యత, నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 182 మంది టెన్త్ విద్యార్థులకు, ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్మెంట్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఈసీ, ఒకేషనల్ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన 35 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులనే భేదభావం లేకుండా పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన వారిని ప్రోత్సహించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి విద్యార్థులను మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు అధిగమించాలన్నారు. 10వ తరగతిలో జిల్లాలో 82 శాతం ఉత్తీర్ణత సాధించడం ద్వారా రాయలసీమ జిల్లాలలో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో సాంకేతికతను పెంచడానికి నాక్ విద్యా విధానాన్ని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి హయాంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్య శిక్షణ వైపు కూడా దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర సమయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలని కోరగా అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అలోచనల మేరకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు గాను ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున షైనింగ్ స్టార్స్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేయడమే కాకుండా ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలలనే తారతమ్యం లేకుండా కేవలం ప్రతిభనే కొలమానంగా తీసుకుంటూ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతస్థాయికి వెళ్లేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకు తగ్గ కృషి చేయాలన్నారు. విద్యార్థులు కోర్ సబ్జెక్టు తో పాటు ఇతర నైపుణ్య మెలకువలను కూడా అభివృద్ధి చేసుకోవడం ద్వారా విద్యార్థులో నాయకత్వ లక్షణాలు అలవర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అన్ని విధాలుగా ఉత్సాహపరుస్తూ ఏ ఒక్క పరీక్షలో తప్పినా వారిని నిరుత్సాహపరచకుండా వెన్ను దట్టి ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో విద్యార్థినిల ఉత్తీర్ణత 60 శాతం పైగా ఉందని మరింత పెంచేందుకు కూడా అన్ని రకాల చర్యలు తీ స ు క ో వ డ ం జరుగుతుందన్నారు. అదే విధంగా పదవ తరగతిలో తప్పిన పిల్లలకు కూడా అవసరమైన సహాయ సహకారాలను అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు కూడా వారి ప్రతిభను దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు ఉపయోగపడేలా కృషి చేయాలన్నారు. అంతకుముందు విద్యార్థులు, తల్లిదండ్రులు వారి మనోభావాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులకు మంత్రి ఎన్ ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికేట్, మెడల్, 20వేల నగదు బహుమతిని అందజేశారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559